# HANNA KRUPA

Christian Devotional Monthly Magazine

సంపుటి : 8 సంచిక : 11

ప్రభువగు యెహోవాయే
నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| చాలని నేను- | కంచర్ల ప్రభుదాసు, నెల్లూరు | 4 |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| అమృతధార | డా॥ కె. డేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 27 |
| సాక్ష్యము | డా॥చిక్కాల ఫ్రెడరిక్ నతానియేల్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీ యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| మే నెల ప్రశ్న | పంతగాని గ్రేషియస్ | 18 |
| ఇది పరిశుద్ధాత్మయేనా? | శ్రీ డేవిడ్ మింగ్స్, బైబిల్ ఉపదేశిని, చెన్నై | 19 |
| ప్రేమను ఫూల్‌చేసిన | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 20 |
| భాషలు ఒక విశ్లేషన | పాస్టర్ టి. సుధాకర్, ఒంగోలు | 22 |
| సాక్ష్యము | బ్రదర్ మందుల జేకబ్ | 25 |
| ప్రయాణంలో మజిలీ | కొడవటికంటి | 27 |
| యేసు కథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |


**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లౌపేట,

6వ లైను, ఒంగోలు- 1.

Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, HKMC, Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital
Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : **0890** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు

సెల్ : **9866716506**

**హన్నాకృప**

**ఆధ్యాత్మిక మాస పత్రిక**

సంపాదకీయం

# నా కుటుంబము

18

ధర్మశాస్త్రము (బైబిల్) మొత్తం న్యాయము, తీర్పు అనే మాట మీద నిలబడియున్నది.

చనిపోయిన తర్వాత అంతిమ తీర్పును ఎదుర్కోబోయే ముందు ఈ లోకంలో మనం జీవించే కాలములో జరిగించిన మంచి, చెడు కార్యాలకు ఇక్కడ ఈ జీవితములోనే అనుభవించందే మరణించరు. ఇది నిజము. బైబిలు అంతా, బైబిల్లోని జీవిత గాథలన్నీ ఈ విషయాన్నే రుజువు పరుస్తున్నాయి.

వృద్ధాప్యములోనైనా ఎక్కువ కాలము జీవించాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు. అంటే ఎనభై ఏండ్లు బ్రతికినా ఇంకా కొంత కాలము బ్రతాకలని అంటామే కాని మరణాన్ని కోరుకోరు. అయితే వృద్ధాప్యంలో కూడా మంచి ఆరోగ్యంతో, మనసు ఉల్లాసముతో ఉండాలంటే అది మన చేతిలో పనే. వృద్ధాప్యంలో ఉన్న నీ తల్లిని, నీ తండ్రిని ఏ విధంగా సన్మాని స్తారో న్యాయాధిపతియైన దేవుడు నీ వృద్ధాప్యములో, నీ పిల్లల ద్వారా అవి నీకనుగ్రహిస్తాడు.

ఇప్పుడు నేను ఢిల్లీలో ఉన్నాను. పత్రికా సంపాదకుని గాను, సువార్తికునిగాను, దేశ విదేశాలలో ఎన్నో కుటుంబా లను చూశాను. క్రైస్తవ కుటుంబాలే కాదు. హైందవుల కుటుంబాలు, ముస్లీంల కుటుంబాలు అన్ని రాష్ట్రాలలోని వారితో కుటుంబ పరిచయాలు కలిగి ఉన్నాను.

వృద్ధాప్యంలో మరణ వాంఛ గలిగిన వారిని చూశాను. మరణం నన్ను చూసి పారిపోతుంది అని చెప్పిన వృద్ధుల ఉన్నారు. మరణం ఇంకా రాలేదని వారే మరణమును వెంబడించారు (ఆత్మహత్య చేసుకున్నారు).

తమను కన్న తల్లిదండ్రులను, తాము కన్న పిల్లతో సమానంగా ప్రేమించని వారు సువార్తికులైనా, సంఘ సంస్క ర్తలైనా ఉత్తములని సంఘస్తులతో కొనియాడబడే వారైనా దేవుని దృష్టిలో యధార్ధపరులు కారు. వారికి దీర్ఘాయుష్షు లేదు. ఇవన్నీ నేను ఊహించి వ్రాయటం లేదు. నా అనుభవములో నేను కండ్లార చూసినవే. ఆ అనుభవాలన్నీ వ్రాస్తే ఒక గ్రంథము కాదు, గ్రంధాలే అవుతాయి.

నా స్నేహితుడైన ప్రసాద్ పరీక్షలలో సరైన ఫలితాలు సాధించని తన కుమారుని తిట్టలేదు, కొట్టలేదు, కోప్పడలేదు. తన కుమారునితో ఒక రెండుగంటలు బైబిలుపరంగా సౌమ్యంగా మాట్లాడాడు. చివరిలో ఇద్దరు కలిసి ప్రార్థించారు. దేవుని ఆత్మ ఆ కుమారుని మీద ఆవరించింది. అటువంటి తండ్రిని ఏ కుమారుడైనా సన్మానించకుండా ఉండగలడా?

మనందరికే కాకుండా, మానవులందరికి విశ్రమింప దగినది, కోరుకొనే ప్రదేశము లేక స్థలము వారి కుటుంబము నివశించే ఇల్లు. అది తాటాకు గుడిశె అయనా శరీరానికి మనసుకు విశ్రాంతి అక్కడే అనుభవములోనికి వస్తుంది.

దేవుడు మానవాళికి ఇచ్చిన బహుమానం కుటుంబము. తన కుటుంబములో తనకు లభ్యం కానిది ప్రపంచంలో మరెక్కడా లభ్యం కాదు. ఎందుకంటే పాతనిబంధన కాలంలో దేవుని దీవెన అయినా దేవుని ఉగ్రత అయినా వ్యక్తిగతంగాకాక కుటుంబపరంగానే నెరవేర్చ బడినవి. విమోచింపబడిన ఇశ్రాయేలీయుల జనాంగము ఐగుప్తు నుండి బయలుదేరినప్పుడు అనేకులైన అన్యజనుల సమూహము కూడా వారిని వెంబడించింది. వారి మధ్యనున్న మిశ్రిత జనము మాంసాపేక్ష అధికముగా కనపరచి జనాంగములో తెగులుకు కారణమైనారు.

కనుక దేవుడు ఏర్పచిన ఒక కుటుంబములోని వారు తమ కుటుంబమునకు చెందని వారిని (వారు క్రైస్తవులైనను) కుటుంబీకులుగా చేర్చకూడదు. దావీదు సొంత అన్నయైన షిమ్యా కుమారుడైన యెహోనాదాబు వలననే అమ్నోనుకు మరణము వచ్చింది. సొలొమోను కుమారుడైన రెహబాము తన తండ్రి తర్వాత రాజైన తర్వాత తన తండ్రియైన సొలొమోను బ్రతికియున్నప్పుడు అతని సముఖమందు సేవ చేసిన పెద్దలను సన్మానించక వారి మాటలను గౌరవించ నందువలన తన రాజ్యము చీలిపోవడానికి కారణమైనాడు. తల్లిదండ్రులను సన్మానించడమంటే వారి మాటలను, సలహాలను గౌరవించటమే. సన్మానించుట అశీర్వాదకరము. అలా చేయకపోతే శాపము అవుతుంది.

సాక్ష్యము

5

# చాలని నేను - చాలిన నా ప్రభువు

**( రెవ. కంచర్ల ప్రభుదాసు )**

బాప్టిస్ట్ డౌనీహాల్ సెంటినరి సెలబ్రేషన్స్ 2002 (సావ నీర్‌లో వారు వ్రాసిన కొంతభాగము 1984-1997) 'రెవ. కంచర్ల ప్రభుదాసుగారు 1984 జూలై మాసంలో మాకు సంఘకాపరిగా వచ్చారు. రెవ. కంచర్ల ప్రభుదాస్‌గారు సన్నగా పిచ్చివాడిలా ఉన్నాడీ అబ్బాయి, ఏమి పనిచేయగలడు? ఇంత పెద్ద సంఘాన్ని మోయగలడా? అని గుసగుసలు పుట్టాయి. కాని పిట్ట కొంచెము కూత ఘనమన్నట్లు గళమెత్తి సువార్త చెప్పనారంభించిన మొదటి ఆదివారము ఆలయమంతా నిశ్శబ్దంతో నిండిపోయింది. ప్రతి వారి హృదయంలో ఆనందం, తృప్తి వెల్లివిరిసాయి. అంతే సంఘము అభివృద్ధి దశలో శరవేగంగా ముందుకు దూసుకుపోయింది. డౌనీ కట్టడం రూపుమారింది. సంఘస్తులు పెరిగారు. ఆలయం పచ్చని పైరుగా తయారైంది. ఈయన 13 సంవత్సరాల కాలములో అనేక మౌళిక మార్పులు తెచ్చాడు. సంఘస్తులను తన సొంత బంధువులుగా ప్రేమించి, ప్రతి విషయాన్ని తన చిరునవ్వుతో సమర్థించేవాడు. ఈయన ఆరు నెలలు అమెరికా వెళ్ళినపుడు మా సంఘము ఆయన స్థానంలో వేరొక కాపరిని నియమించలేదు. ఆ ఆరు మాసాలు పనిలో లేక పోయినా ఆయన జీవితము ఆయన సతీమణికందజేసి ఆ కుటుంబానికి మా సంఘం సహాయపడింది. ఈ సమయములో ఈ ఆలయా నికి అత్యంత సేవలందించి, గుడి ఎడమ భాగ నిర్మాణానికి, ముందు పోర్టికోకి, బెల్ టవర్ నిర్మాణానికి మరియు అనేక విషయాలలో సంఘస్తులను చైతన్య పరచి విరాళాల రాబడికి సహాయపడిన రెవ.శ్రీ కంచర్ల ప్రభుదాసు గారికి మా సంఘము తరుపున శతకోటి వందనాలు." 1996వ సంవత్సరము యస్.టి.బి.సి వారు నా ఉపాధ్యాయులు రెవ.శ్రీ దానం ఇశ్రాయేలు గారు ఇవాంజలికల్ డైరక్టర్‌గా రిటైడ్ అయిన తదుపరి ఆ పరిచర్యను నన్ను కొనసాగించమని కోరగా నాకు రెవ.శ్రీ దానం ఇశ్రాయేలు గారు ఇచ్చిన ప్రోత్సాహంతో డౌనీహాల్ సంఘమును విడచి వెళ్ళక, మరొక కాపరిని ఏర్పాటు చేసుకొనే వరకు వుండి సేవ కుంటుపడకుండా యస్.టి.బి.సి సువార్త పరిచర్యలో ప్రవేశించితిని. 1997 నుండి 2001 వరకు సమావేశములో నేను కోరని రీతిగా నాకు తెలియనివి నా చేత కానివి, అసోసియేట్ సెక్రటరి, జనరల్ సెక్రటరి, ప్రాపర్టీస్ డైరక్టర్ పోస్టులు నా పై నుండి దొర్లిపోయినవి. అయినను ఆ సమయములో యస్.టి.బి.సి 30 ఫీల్డ్‌లలో మరి ఇతర సంస్థలలో సువార్త కొరకు ప్రభువు నన్ను విస్తారంగా వాడుకొన్నాడు. ఆ సమయంలో డాక్టర్ శ్రీ జి. దేవదానంగారు, పాస్టర్ శ్రీ జి.డి.డి దివాకర్ గారు మరియు మా స్టాఫ్ వీరంత నన్ను సువార్త సేవ కొరకు ఎక్కువగా ప్రేరేపించి, ప్రోత్సహిం చారు. నన్ను సువార్త సేవకు సంబంధించిన విషయములలో తప్ప మరి వేరే ఏ విషయములో కూడ నాతో చర్చించేవారు కాదు. సంఘమును, కాపరులు సదస్సులు, ప్రార్థన కూడికలు, నెలకు 20 నుండి 25 దినములు వరకు ఆయా స్థలములలో విరివిగా వాడబడినాను. ఆ సమయములోనే నెల్లూరులో 'కమ్' అనే సువార్త దళం ఏర్పడింది. అందులో అనేక మంది డాక్టర్లు, వ్యాపారస్తులు, ఉద్యోగులు కలుసుకొని అందరి సహకారంతో విదేశీ సహాయం లేకుండా సంఘాలను స్థాపించకుండా మూడు వసంతాలలో 300 గ్రామాలలో ప్రతి ఇంటికీ, ప్రతి వీధికీ, ప్రత ఊరులో ఒక సభ ఏర్పాటు చేసి సువార్తను బహుగా చాటించాము. అంతేకాకుండా అనేక ప్రాంతాలలో మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి ఉచిత వైద్యము అందించాము. కొంతమంది తెలియక అపార్థము చేసుకున్నా, మేము మాత్రం నిస్వార్థంగా ప్రభువు సేవ చేసినాము. రాను రాను ఆధ్యాత్మిక వాక్య పరిచర్య తప్ప అడ్మినిస్ట్రేషన్ పరిచర్యకు నేను ఎంత మాత్రము పనికిరాను అని తెలుసుకొని నేను 2001 అక్టోబర్ మాసంలో మూడు నెలల నోటీస్ ఇచ్చాను. ఆ సంగతి సహోదరిఆర్. అన్నమ్మగారు తెలుసుకొని నన్ను కాపరిగా మా సంఘమునకు రమ్మని కోరింది. శ్రీమతి ఆర్. అన్నమ్మగారు కీ.శే. ఇశ్రాయేలు గారు నేను డౌనీ హాల్ పాస్టర్‌గా వున్నప్పుడే నన్ను ఎంతో ప్రేమించేవారు. కీ.శే. ఇశ్రాయేలు గారు చాల పెద్ద వయస్సు వారు అయిన మంచి స్నేహితునిగా చాల సంగతులు కలసినప్పుడల్లా సంభాషించేవారు. డౌనీ హాల్ సంఘమువారు 60 సం॥లు వయస్సు పై బడిన వారిని గౌరవించినప్పుడు కీ.శే.ఇశ్రాయేలు గారిని కూడ గౌరవిం చాము. వారికి మా యెడలవున్న ప్రేమతో నన్ను సంఘ

కాపరిగా వుండాలి అని ఎంతగానో అడిగారు. డిసెంబరు మాసములో కీ.శే. ఆర్ అన్నమ్మ గారు శ్రీ జి.జె. అశోక్ కుమార్ గారిని తీసుకొని వచ్చి నన్ను కాపరిగా రమ్మని పిలిచారు. నాకు అక్కడ పరిస్థితులు తెలియనందువలన మూడు సర్వీసుల టైమింగ్స్ సమస్యలు ఇంక ఎన్నో సాకులు వారితో చెప్పినాను. మరల 2002 జనవరి మాసంలో శ్రీ జి.జె. అశోక్ కుమార్ గారు శ్రీమతి అన్నమ్మ గారు మరికొందరు పెద్దలు మా ఇంటికి వచ్చి నన్ను ఆహ్వానించగా సువార్తలో నాకు వున్న భారమువలన నెలకు ఒక వారం బయట సేవలో ఉంటాను. పులిపీఠం విషయములలో మీరు కల్పించుకో కూడదు, నేను మీ జనరల్ బాడి విషయములలో కల్పించు కోను అని మాట్లాడుకున్నాము. మనము కోరనివి ఇష్టము లేనివి చేదు అయిన అనుభవాలు ప్రభువు మన దగ్గరకు తీసికొని వచ్చి అందులో అనుభవ పూర్వకమైన సత్యాలు నేర్పుతారు. ఆ మాసములో కూడ నా మూడు మాసముల నోటీసుకు ఏలాంటి రిప్లై లేనందున ఫస్ట్ సర్వీసు సెక్రటరీ బి. పాల్‌శ్యామ్‌గారికి తెలియజేయగ వారు కొన్ని నిబంధనలతో సంఘ కాపరిగా నియమించినారు. 2002 ఫిబ్రవరి మాసం ది లోన్ స్టార్ తెలుగు బాప్టిస్టు 1 సర్వీస్ పాస్టర్‌గా చేరినాను. 2002 నుండి నేటి వరకు లోన్‌స్టార్ తెలుగు బాప్టిస్టు సంఘములో వుంటున్నాను. సంఘ నాయకులు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. కొన్నిసార్లు నా అనారోగ్య కారణంగా కోపపడిన నా సొంత బంధువులకంటే ఎక్కువగా ప్రేమించి నా పరిచర్యలో ఎంతో ప్రోత్సహించినారు. క్రొత్తగా క్రిస్మస్ సమయములో గానలహరి కార్యక్రమము, ఆ కార్యక్రమములు ప్రతి ఏడాది లోకల్ టి.వి.లో ప్రసారింపజేస్తున్నాము. నా రచనలకు సంగీతము కూర్చడములో శ్రీమతి సుకేసిని నోబుల్, దైవజనుడు ఐ.ఇ.యమ్ లో పనిచేయుచున్న శ్రీ జాన్ డగ్లస్ గారు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. యువకుడైన నవరాజు అన్ని కార్యాలలో ఎంతో చేదోడువాదోడుగా వుండి చక్కగా సహాయపడుచున్నాడు. స్త్రీల సమాజము కొంత ఉజ్జీవింపబడి క్యాండిల్ లైట్ సర్వీస్ ఒక టౌన్ స్త్రీల సదస్సు నిర్వహించు చున్నది. గ్రామీణ సువార్త సేవకై కీ.శే. ఇశ్రాయేలు గారు ఆనాడు ఇంతటి వసతులు లేకపోయిన ఎంతో కృషి చేశారు. ఆ బాటలోనే శ్రీమతి. ఆర్. మహిమాంబ గారు కూడా ఎంతో ఉత్సాహముగా పరుగులు తీస్తుంది. ఉదయాన్నే ప్రాతఃకాలమే సువార్తను మైకు ద్వారా వినిపించుచున్నాము. ప్రస్తుతము పనిచేయుచున్న సంఘము కాబట్టి ఎక్కువ సంగతులు క్రోడి కరించలేకపోతున్నాను. ప్రతి మొదట సోమవారము జరుగు చున్న కాపరుల సదస్సుకు సంఘస్థులు ఎంతో ప్రోత్సాహముగా భోజన సదుపాయములు కలుగజేయుచున్నారు. గ్రామీణ ఆలయ నిర్మాణములకు  సంఘ కాపరుల సైకిళ్ళకు, వి.బి.యస్. పిల్లల కార్యక్రమములకు బహుమానాలకు ఎంతో సహకారము అందిస్తున్నారు. సంఘ ఔదార్యము, సంఘస్తుల దాతృత్వము ఎంతో గొప్పది. ఆ ప్రభువు యేసే ప్రతి అవసరాన్ని తీర్చి దీవిస్తాడు. నేను పరిచర్య చేసిన సంఘములలో సహకరించిన ఎందరి పేర్లో వ్రాయలేకపోయాను. దయచేసి క్షమించగోరుతున్నాను. చాలా తక్కువ సమయములో ఈ పుస్తకము సిద్ధపరచుట వలన ఎన్నో సంగతులు ఎన్నో పేర్లు వ్రాయలేకపోయాను. మరి మరి క్షమించి, మా కొరకు ప్రార్థించండి. ప్రభు మితిలేని కృప వలన ఏలూరు సంఘములో సజీవస్వరాలు.డౌనీ హాల్ సంఘము, నెల్లూరులో సువార్త సుమాలు, ప్రస్తుతం పరిచర్య చేస్తున్న లోన్‌స్టార్ తెలుగు బాప్టిస్టు ఫస్ట్ సర్వీసు లో శ్యామలరెడ్డి గారి సహకారములో "ప్రార్థనే దైవసాధన" అనే సి.డి. విడుదల చేయగలిగినాను. దేవుని నామమునకు మహిమ కలుగునట్లు సేవలో పాలుపంచుకున్న అందరికి నా ధన్యవాదములు.

**మా కుటుంబము**

బహు చిన్న వయస్సులో మా వివాహము జరిగింది. కొద్ది సంవత్సరములకే నా భార్య గర్భంలో యుట్రస్ బాగా లేనందువలన అబార్షన్‌లు అయ్యేవి. గర్భం నిలబడుట చాలా కష్టం అని పిల్లలు కలగటం కూడ కష్టమేనని డాక్టర్లు చెప్పారు. మేము చాల హాస్పిటల్స్ తిరిగినా ఫలితం కనిపించ లేదు. అటువంటి పరిస్థితుల్లో పిల్లలపై వున్న మమకారంతో సిమెంటునగర్‌లో వున్నప్పుడే మేము మా బంధువులలో ఒక పాపను తీసుకొని ఆ పాపకు మీనాకుమారి అను పెట్టి పెంచాము. నెల్లూరులో మేము పరిచర్య చేయుచున్నప్పుడు తల్లిదండ్రులు చనిపోయిన మా బంధువులలో ఒక పాపను సునీత అనే పేరు పెట్టి పెంచుకున్నాము. నా భార్యను అంతకు మునుపు ఎన్నో ఆసుపత్రులలో చూపించాను. గర్భ సంచి సరిలేనందువలన, ప్రతిసారి రెండు, మూడు నెలల్లో గర్భస్రావము జరిగింది.

(సశేషం)

# ప్రజాపతి బలియాగం



## విశ్వకర్తయైన ఏకైక దేవుడు

### యూదుల (ఇశ్రాయేలు) పరిశుద్ధ గ్రంథము

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను, శూన్యముగాను ఉండెను. దేవుని "ఆత్మ" జలముల పైన కదులుచుండెను; దేవుడు– వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను; దేవుడు వెలుగును, చీకటిని వేరు పరచెను. దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను. ఆది. 1:1–2.

ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. నిజమైన వెలుగు ఉండెను. అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది. ఆయన లోకములో ఉండెను. లోకము ఆయన మూలముగా కలిగెను కాని లోకమాయెనను తెలుసుకొనలేదు. యోహాను1:1–10వ. దేవుడు "ఆత్మ" గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను. యోహాను4:24వ.

పరిశుద్ధ బైబిలులో దేవునికి పేరు లేదు. దేవుడు మోషేను ఇశ్రాయేలీయుల యొద్దకు పంపగా –మోషే వారు నిన్ను ఎవరు పంపిరి ఆయన పేరేమని నన్ను అడిగిన యెడల వారికి నేనేమి చెప్పవలెనని దేవుని అడుగగా అందుకు దేవుడు "నేను ఉన్నవాడను" అను వాడనై యున్నాను అని చెప్పెను. "I am that I am" మరియు ఆయన "ఉండును అనువాడు" (అదృశ్యుడు, అక్షయుడు) నన్ను పంపెనని ఇశ్రాయేలీయులతో చెప్పవలెనని మోషేతో చెప్పెను. నిర్గమ. 3:14వ ఇశ్రాయేలు వారి ధర్మశాస్త్రమందు (బైబిలు) హెబ్రీ భాషలో దేవుని ''యెహోవా'' అని ఉదహరించిరి. ఈ పదమునకు "స్వయంభవు" అనియు "తన్ను తాను ప్రత్యక్ష పరచుకొను వాడనియు" అర్థము. కావున ఈ పదము దేవుని స్వభావము లేక గుణములను సూచించుచున్నదే గాని ఆయన యొక్క పేరు ఏమాత్రమూ కాదు. ఈ పదము లేక దాని పర్యాయ పదము బైబిలులో 6823 సార్లు కనబడుచున్నది. భూదిగంత ములను సృజించిన "యెహోవా" నిత్యుడగు దేవుడు. "యెహోవాను నేనే;" ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను. నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను యెష.40:28. వేదములలో "దేవుడు వాక్కు" సంస్కృత భాషయందు ఒకే అక్షరమైన "ఓం" అనగా దేవుడు. "ఓం" కారము నందు 3 అక్షరములు ఇమిడియున్నవి. అవి అ,ఉ, మ అర్థము :– అ విశ్వం(తండ్రి), ఉతైజనం(కుమారుడు) మ ప్రజ్ఞం (పరిశుద్ధాత్ముడు) ఈ ముగ్గురునూ ఒక్కటే. తండ్రి కుమారుడు పరిశుద్ధాత్ముడు కలిసి ఒక్కటే. "ఓం" అనగా దేవుడు గనుక ఈ ముగ్గురిని విడదీయలేము. వేరువేరుగా చూడలేము.

ఉదా:– నీరు ద్రవపదార్థము, ఐస్, ఘనపదార్థము, ఆవిరి, వాయుపదార్థము ఈ మూడు ఒక్కటే.

ఉదా:– సూర్యుడు, సూర్యబింబము, వెలుగు, వేడి=సూర్యుడే.

ఖురాను "కలియత్ ఉల్లా" అనగా దేవుని వాక్యము అని ఇమ్రాన్ అను సురాలో 30:40 ఆయతులలో 4:7 లో పిలువబడుచున్నాడు. నిసా అను సురాలోని 169వ ఆయతులో ఆయన "రహుల్లా" అనగా దేవుని "ఆత్మ" అని పిలువబడు చున్నాడు. ఈ ఆయతులోనే యేసు మరియమ్మ కుమారుడు, దేవుని ప్రవక్త దేవుడు మరియమ్మలో నుంచిన వాక్యము ఆయన యొద్ద నుంచి వచ్చిన "ఆత్మ" అని వర్ణించబడు చున్నాడు. దేవుడు దేవుని వాక్యము, దేవుని ఆత్మ ఇదియే దైవ త్రిత్వము. కాబట్టి "అల్లా" యొక్క వాక్కు ఆత్మయునైన వాడు దేవుని కుమారుడు గాక దేవుడై యున్నాడని నిస్సందేహముగా చెప్పగలము మరియు "ఈసాయిబన్–మరియాము" యేసు తల్లియైన మరియమ్మ సాటిలేని స్త్రీ. మానవ ధర్మము ప్రకారము గాక అద్భుత రీతిగా ఆమె కుమారుని కనెను. అంబియా అను సురాలో 91వ ఆయతు దేవుడైన "అల్లా" మేము మా వాక్కును, ఆత్మను మరియమ్మలోకి పంపితిమి. మేము

ముగ్గురముకాదు ఒక్కటేయని కలదు.

**మాండ్యూఖ్యోపనిషత్‌ను బట్టి** "ఓం" అను వాక్ శబ్దము అ,ఉ,మ లను బట్టి మూడు అక్షరముల సమ్మేళనం. "అ" అను శబ్దము భూతకాలమునకును, "ఉ" అను శబ్దము వర్తమానకాలమునకును, "మ" అను శబ్దము భవిషత్ కాలమునకును వర్తించుచున్నవి. పై విషయములను బట్టి చూచిన "ఆత్మ" యై యున్న దేవుడు త్రికాలములలో ఏకరీతిగా ఉన్న వాడని తెలియుచున్నది.

**చాందోగ్య ఉపనిషత్‌లో** "తత్వమసి" అనగా నీవు సర్వవ్యాప్తమైన "ఆత్మ". ఈ నాలుగు జీవులలో ప్రతి జీవికి ఆరేసిరెక్కలుండెను. అవి చుట్టును రెక్కల లోపటను కన్నులతో నిండియున్నవి. అవి భూత, వర్తమాన, భవిషత్ కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని మానక రాత్రింబగళ్ళు చెప్పుచుండును. ప్రకటన 4:8వ

**గాయత్రి మంత్రము:-** "ఓం భూర్భువః స్వః తత్స తుర్వరే ణ్యమ్ భర్గోదేవశ్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్॥ (బు 3:62:10 - యజు 36-3 సామ 3-26-10)

ప్రతిపదార్థము:-ఓం -ఓంకార స్వరూపుండు

భూ- ప్రాణ స్వరూపము, భువ:-దుఃఖనాశకము, స్వః - సుఖ స్వరూపము, తత్ - అ, సవితుః - తేజస్సుచే ప్రకాశించు, వరేణ్యం-శ్రేష్ఠమైన, భర్గః-పాపనాశకమైన తేజము కలిగిన, దేవస్య- దేవుని యొక్క దివ్య నామమును, దీమహి-ధ్యానింతుము, యః-ఆదేవుడు, నః- మా యొక్క, ధియః-బుద్ధులను, ప్రచోదయాత్- ప్రేరేపించునో, ఆతేజస్సును ఎల్లప్పుడు ధ్యానింతుము.

**ముఖ్య గమనిక:-** మన దేశమందలి ముక్కోటి దేవతలలో నోక్కపేరైననూ ఉదహరింపక "నామమును" ధ్యానింతము అని ఈ "గాయత్రి" ప్రార్థనలోనున్నది. కావున మనము పై గుణములు గల "నామమును" గుర్తించవలెను.

మరల యేసు - నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండునని వారితో చెప్పను. యోహాను8:12వ మేము ఆయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా - దేవుడు వెలుగై ఉన్నాడు. ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు. 1యోహాను 1:5వ

**ఈ ఆత్మ స్వరూపియైన, తేజస్సు కలిగిన దేవుని యొక్క సృష్టి క్రమము.**

**1వ దినము చీకటియై ఉన్న లోకము నీకు వెలుగు.**

దేవుడు వెలుగు కలుగును గాక అని అనగానే వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్లు దేవుడు చూచెను. దేవుడు వెలుగును, చీకటిని వేరుపరచెను. వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేర్లు పెట్టెను. తండ్రీ లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమలో నన్ను యిప్పుడు నీ యొద్ద మహిమ పరుచుము. ఆదినుండి యేసుక్రీస్తు ప్రభువు యోహాను17:5.

**2వ దినము** జలములను వేరుపరుచుట - జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచు గాక అని ఆజ్ఞాపించెను. దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరచగా ఆప్రకారమాయెను. విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను. ఆయన ఆకాశ విశాలమును స్థిరపరచినపుడు మహాజలముల మీది మండలములను స్థిరపరచినపుడు జలములు తమ సరిహద్దులు మీరకుండునట్లు ఆయన సముద్రమునకు పొలిమేరను ఏర్పరచినపుడు భూమి యొక్క పునాథులను నిర్ణయించినపుడు నేను ఆయన దగ్గర ప్రధాన శిల్పినై అనుదినము సంతోషించుచు నిత్యము ఆయన సన్నిధిని ఆనందించుచుంటిని. సామెతలు 8:27-29 యెహోవా వివేచన వలన ఆకాశ విశాలమును స్థిపరచెను. ఆయన తెలివి వలన అగాధ జలములు ప్రవహించుచున్నవి. మేఘముల నుండి మంచు బిందువులు కురియుచున్నవి.. సామెతలు 13:19,20. అనాదిగానున్న ఆకాశాకాశ వాహన మెక్కు వానిని కీర్తించుడి ఆయన తన స్వరము వినబడ జేయును. అది బలమైన స్వరము. కీర్తన 68:33. చూడుము ఆకాశము మహాకాశము భూమియు అందున్న దంతయూ యెహోవాదే. నరులు తమకు దేవతలను కల్పించుకొందురా! అయినను అవి దైవములు కావు. యిర్మీ.16:20 వట్టి విగ్రహాలే. యెహోవా ఆకాశ వైశాల్య మును సృజించిన వాడు. 1దిన.16:26. దేవుడు తన జ్ఞానము చేత ఆకాశమును కలుగజేసెను. ఆయన కృప నిరంతర ముండును. కీర్తన. 136:5.

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము' (రోమా 6:23). ఇశ్రాయేలీయుల దేవుడే 'నిన్ను కనిన దేవుడై యున్నాడు (ద్వితీ 32:18) ఆ దేవుడే 'జీవముతో కూడిన నిరీక్షణ కలుగునట్లు మనలను తిరిగి జన్మింపజేసినాడు' (1పేతు. 1:3). ఇశ్రాయేలీయుల నిరీక్షణ ఏమిటంటే వాగ్దాన భూమికి అనగా కానాను చేరుట, దానికి సాదృశ్యంగా ఇప్పటి క్రైస్తవుల నిరీక్షణ ఏమంటే రాబోవు యుగములో అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో తన రాజ్యము కొరకు వచ్చు నప్పుడు ఆయనతో పునరుత్థానమును పొందుట (లూకా 20:34, ఫిలిప్పీ 3:10,11) పాఠకులు ముఖ్యంగా గమనిం చాల్సిన విషయము మొదట వెయ్యేండ్ల పరిపాలన, ఆ తరువాత నిత్యజీవములోనికి ప్రవేశించుట.

ఈ సంగతులనుబట్టి, కేవలం హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం మాత్రమే కాక, హెబ్రీ పత్రిక యొక్క పూర్తి భావమమును మనము గ్రహించగలము. ఇశ్రాయేలీయుల అరణ్య సంచారము, వారు దేవునితో నడచుటకును, దేవుడు పరిశుద్ధుడైయున్నట్లు వారును పరిశుద్ధులుగా నుండుట నేర్చుకొనుటకు అని జ్ఞాపకముంచుకుందాము (లేవీ. 11:45). ఇది ఏ విధంగా సాధ్యము? ఇశ్రాయేలీయులు పూర్తిగా విమోచింపబడి, రక్షణ సంపూర్ణమైనప్పుడు మాత్రమే సాధ్యము. ఇది వారి నిత్య తీర్పును గురించి కాక వారు దేవునిని గూర్చి, దేవుని మార్గములను గూర్చి నేర్చు కొని దేవుడు వారికిచ్చిన వాగ్దాన భూమిని స్వాధీనపరచు కొనుటకును, శక్తిమంతులగుటకును అని గ్రహించాలి (ద్వితీ. 11:18-23) వారు దేవుని వాగ్దాన భూమిలో ప్రవేశించి, దేవుని ప్రజలైయుండి, భూమి మీదనున్న మానవాళికి ప్రతినిధులై అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానములను సమస్త జనాంగములకు తెచ్చుటకు కారణమై యున్నారు (ఆది. 12:1-3; 22:17,18) అదే విధంగా మనము కూడా తిరిగి జన్మించాము (యోహాను 3:6, యాకోబు 1:18, 1పేతురు 1:3,23) విమోచించబడినాము (ఎఫెసీ. 1:7, 1పేతు. 1:18) పవిత్ర పరచబడినాము (1కొరింథతీ 1:30,31; హెబ్రీ 10:10) దేవుని కొరకు ప్రత్యేకించబడినాము. ఆయన వాక్యము మనకనుగ్రహించ బడినది (కొరింథి 6:17; 12,13) మరియు మనము ఈ లోకము అను అరణ్యములో దేవుని గూర్చి తెలుసుకొనుటకు, క్రీస్తును అనుసరించుట (మత్తయి 11:29,30; యోహాను 8:12; ప్రకటన 14:4) ద్వారా ఈ లోకములో ఆయనకు సాక్షులుగా జీవించుటకును రానైయున్న ఆయన రాజ్యములో ఆయనతో కూడా ఏలుటకును దేవుడు మనలను ఏర్పరచు కున్నాడు.

హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం వరకు వున్న ముఖ్య విషయాల్ని ఒకసారి పరీక్షించుకుందాం. మొదటి అధ్యా యము యేసుక్రీకస్తు భూమి మీద జన్మించక మునుపు (హెబ్రీ. 1:1,2) దేవదూతల ద్వారాను, నానా విధములుగా మాట్లాడిన దేవుని కుమారుని యొక్క అత్యున్నత గొప్ప తనాన్ని, ఆయన వాక్యాన్ని వివరిస్తున్నది. ఈ విషయం యేసుక్రీస్తు తన ముగ్గురు శిష్యుల యెదుట కొండపై రూపాంతరము ఈ విషయాన్ని వివరిస్తున్నది. ఏలియా, మోషేలు ప్రత్యక్షమైనారు. పేతురు ముగ్గురికీ మూడు నివాసములు ఏర్పాటు చేస్తానని అనగా ముగ్గురిని సమా నంగా ఎంచి చెబుతుండగా అతని మాటలను ఆటంక పరుస్తూ పరలోకము నుండి ఒక స్వరము 'ఈయన యందు నేనానందించు నా ప్రియ కుమారుడు. ఈయన మాట వినుడు' అని చెప్పుచున్నది. అంటే యేసే ఘనుడని అర్థం (మత్తయి 17:5) నిజముగా క్రీస్తు సృష్టికర్తయై యుండి, దేవుని ఉద్దేశమును నెరవేర్చుటలో సృష్టియంతటిని వినియోగించువాడు. ఆయన దేవదూతల కంటెను, వారికంటే శక్తి, బలముగల వారికంటెను గొప్పవాడై యున్నాడు (2పేతు. 2:11) మరియు రక్షణయను స్వాస్థ్య మును పొందబోవు వారికి పరిచారకులైన దేవదూతల కంటెను గొప్పవాడు (హెబ్రీ. 1:14) ఇక్కడ పొందబోవు (వారసులు) అను మాట ఇప్పటికే పొందిన రక్షణను గూర్చి మాత్రమే కాక, రాబోవు కాలములో పొందబోవు వాటిని గూర్చి కూడ తెలియజేయుచున్నది (పేతు. 1:4,5). మొదటి అధ్యాయములో ఆయన మహిమ యొక్క తేజస్సును, తత్త్వము యొక్క మూర్తిమంతమునై యుండి మహత్తుగల మాటచేత సమస్తమును

నిర్వహించుచూ, దేవతల కంటెను, ప్రధానుల కంటెను శ్రేష్టమైన నామమును పొంది, వారికంటెను శ్రేష్టుడై, దేవుని కుడి పార్శ్వమున ఉన్నట్లుగా తెలియపరచుచున్నది.

రెండవ అధ్యాయము పాతనిబంధనలో అరణ్య ప్రదేశంలో దేవదూతల ద్వారా దేవుని మాటకు లోబడిన ఇశ్రాయేలీయుల కంటే దేవుని కుమారుని మాట వినువారు మరి ఎక్కువ ఉత్తరవాదులై యున్నారని విశదపరచుచున్నది. 'ఇంతగొప్ప రక్షణ' అనునది ఉచితంగా ఇవ్వబడిన నిత్యజీవ మును గూర్చి మాట్లాడుట లేదు కాని, ఇశ్రాయేలీయులకు వాగ్ధానము చేయబడిన కానాను దేశమును గూర్చి వ్రాయబడినది. ఈ కానాను దేశ ప్రవేశము నేటి విశ్వాసులకు వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించుటకు సాదృశ్యమైయున్నది. కాబట్టి ఇందులో ఉన్న శిక్షలు నిత్యజీవములో జరిగేవి కావు. వెయ్యేండ్ల పరిపాలనలో జరిగేవని గమనించండి. ఇది చాలా ముఖ్యం. 5వ వచనము యొక్క భావము ఎందుకు మనము దేవుని కుమారుని మాటలయందు లక్ష్యముంచవలెనో (1వ వచనము) తెలియజేయుచూ హెబ్రీ పత్రిక యొక్క సంపూర్ణ భావమును తెలియజేయుచున్నది'. మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును (వెయ్యేండ్ల పరిపాలన) ఆయన దూతలకు లోబరచలేదు. (5వ వచనము) నేటి యుగములో దేవదూతలు దేవుని ప్రభుత్వములో తీర్పు తీర్చువారై యున్నారు. తుదకు దేవుని మీద తిరుగుబాటు చేసి, అపవాదిని అనుసరించిన దేవదూతలు కూడా యిప్పటికిని అధికారములోనే ఉన్నారని దానియేలు 10వ అధ్యాయం తెలియజేయుచున్నది.

ప్రస్తుత దేవదూతలు ఈ యుగంలో మానవుల కంటే శక్తిగలవారై యున్నారు. (1పేతురు 2:10,11, యూదా8,9) అయితే రాబోవు యుగములో 'పరిశుద్ధులు ఈ ప్రపంచ మునకు తీర్పు తీరుస్తారు' మరియు 'మనము దేవదూతలకు తీర్పు తీరుస్తాము' (1కొరింథీ. 6:23) మనము మాటలాడుచున్న ఈ రాబోవు లోకము వెయ్యేండ్ల పరిపాలనను గూర్చియే గాని, నిత్యజీవమును గూర్చి కాదు.

2వ అధ్యాయము ఆది. 1:26,27లో దేవుని స్వరూపములో, దేవుని పోలికలో సృష్టించబడుట మానవుని గూర్చి దేవుని ఉద్దేశమును తెలియజేయుచున్నది. ఈ భూమిని ఏలుటకు మానవుని దేవుడు తన స్వరూపములో సృజించాడు. 'నీవు దేవదూతల కంటే వానిని కొంచెము తక్కువ వానిగా చేసితివి'. 'వాని పాదముల క్రింద ఏమియు లేదు' అనగా మానవునికి ఆ ఏలుబడి లేనట్లుగా కనబడు చున్నది (హెబ్రీ. 2:7,8) ఇక్కడ యేసుక్రీస్తు దేవుని గొర్రెపిల్లగా కాక రక్షణకు ఆధారముగా కనిపించుచున్నారు. యేసుక్రీస్తును ప్రధాన యాజకునిగా మనము పరిచయము చేయుచున్నది. ఇశ్రయేలీయులు ఐగుప్తు నుండి విమోచన, విడుదల పొంది ఎఱ్ఱ సముద్రములో నుండి అరణ్య ప్రదేశములో ప్రవేశించు వరకు యాజకత్వము అనునది మనకు పరిచయము చేయబడలేదని జ్ఞాపకం వుంచుకుందాము. ప్రత్యక్ష గుడారములో బలులతో కూడిన యాజకత్వము నిత్యత్వ మునకు సంబంధించిన విమోచన, రక్షణకు సంబం ధించినది కాక పాపులైన మనుష్యులలో పరిశుద్ధుడైన దేవుడు సంచరి స్తాడని తెలియజేయుచున్నది. ఆ విధంగా మానవులు పరిశుద్ధులై దేవునిలో నడుచుచూ ఆయన మార్గములను తెలుసుకోవాలంటే వారు క్రమమైన రక్తప్రోక్షణ బలుల ద్వారా శుద్ధీకరించబడవలసి యున్నది. ఇది నిత్య తీర్పునకు సంబంధించినది కాదు గాని దేవునిలో సహ వాసంలో దేవుని జ్ఞానములో కొనసాగుట కొరకు ఉపయోగ పడుతుంది. ఆ విధంగానే యేసుక్రీస్తు సిలువ రక్తము ద్వారా విమోచించబడి ఆత్మలో జన్మించిన మనము నిత్య తీర్పు కొరకు కాక దేవుని సహవాసములో జీవించుటకు యేసురక్తములో శుద్ధీకరించబడిన మనము ఇంకనూ దినదినము బలపడ వలసిన వారమైయున్నాము. అందుకే మనకు ప్రభు బల్లారాధన ఇవ్వబడింది. 'అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును (1యోహాను1:7). దేవుడు తన ధర్మశాస్త్రమును ఇశ్రాయేలీ యుల పాపమును తెలియజేయుటకును, వారు పరిశుద్ధులు కాదని వారికి తెలియజేయుటకును అనుగ్రహించాడు (రోమా 7:7) కనుక ధర్మశాస్త్రము ననుసరించి ప్రత్యక్ష గుడారములో బలుల నర్పించుట ద్వారా వారు దేవుని సహవాసములో కొన సాగునట్లు అనుగ్రహించాడు. అదేవిధంగా మనము కూడా దేవుని వాక్యములో ఆయన వెలుగులో నడచునట్లు దేవునితో సహవాసము కలిగియుండునట్లు పాపమునకు దూరముగా నుండునట్లు రక్షణను కొనసాగించవలసి యున్నది.

# అమృతధార

(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

నోవహు ముగ్గురు కుమారుల్లో ఒకడు హాము. ఈ హాము కొడుకు కూషు. కూషుకు పుట్టిన అయిదుగురు కుమారుల్లో రెండవ వాడే హవీలా. అంటే ఈ హవీలాకు నోవహు ముత్తాత. షేము వంశావళిలో కూడా హవీలా పేరుతో ఒకడున్నాడు.

అయితే హవీలా దేశానికి కర్త అయిన వాడు కూషు కుమారుడే! ఎందుకంటే కూషు ఆఫ్రికా జాతులకు ఆద్యుడు. అరేబియా ఈ ఖండానికి సమీపంగా ఉండడం అందుకు ఆధారం. అయితే ఇప్పుడీ పీషోను నది (హవీలా దేశం చుట్టూ పారే నది) ఆనవాలు చిక్కడం లేదు. ఈ నది భూగర్భంలో అంతర్వాహినిగా మారిపోయింది. ఈ పీషోను అంతర్వాహినియై అరేబియాకు తూర్పు దిక్కున ఉన్న హిందూ దేశంలో సింధు నదిగా అవతరించినదని ఈ రచయిత అభిప్రాయం.

ఎందుకంటే ఏదేనులో నుండి పాయలైన నాలుగు నదులకు చెందిన మూడు నదుల తీరాల్లో ప్రపంచ ప్రసిద్ధమైన ఈజిప్షియన్. సుమేరియన్. బాబిలోనియన్, అస్సీరియన్ నాగరికతలు వెలిశాయి. అలాంటిదే సింధు నాగరికత. ఈ సింధు నాగరికత బయలుపడిన పీషోను లేదా సింధు నదీ తీరాన వెలసింది. అని భావింపవీలుంది. అయితే ప్రస్తుతానికి పీషోను నది ప్రస్తావనను పక్కన పెట్టి రెండోనది గీహోను గురించి పరిశీలిద్దాం.

ఈ గీహోను పేరు ఇప్పుడు నైలునది. ఈ నదీ తీరంలో వెలసిన అపూర్వమైన నాగరికతే ఈజిప్టు నాగరికత. ప్రాచీన ఈజిప్టు ప్రజల నివాసమైన నైలునది లోయ పొడవు సీనాయి నుండి మధ్యధరా సముద్రం వరకు 500 మైళ్ళు ఉంటుంది. తూర్పున రాతి గుట్టలు, పశ్చిమంగా సహారా ఎడారి, దక్షిణంవైపు నైలునది ప్రవాహం, ఉత్తరంగా మధ్యధరా సముద్రం ఈజిప్టుకు ఎల్లలు.

నైలునదీ మందగమనం నౌకాయానాన్ని ప్రోత్సహించింది. నైలునదీ లోయను 'నాగరికతా ఊయల' (క్రాడిల్ ఆఫ్ సివిలైజేషన్) అంటారు. ఈజిప్షియన్లయిన వీరిది ఎరుపు వన్నె కలిగిన గోధుమ వర్ణం కోల ముఖాలు, లోతైన కళ్ళు, కండపట్టిన పెదవులు, పొట్టి ముక్కులు, నిటారైన నల్లని వెంట్రుకలు వీరి భాష హెమిటిక్ భాషా కుటుంబానికి చెందినది. ఈజిప్టు చరిత్రలో స్పష్టంగా నిర్వచించదగిన యుగాలు మూడు. అవి పిరమిడ్ యుగం (క్రీ.పూ. 3400-2500) ఫ్యూడల్ యుగం (క్రీ.పూ.1800) నవీన సామ్రాజ్యయుగం (క్రీ.పూ. 1580-1150).

పిరమిడ్ యుగం తర్వాత నెలకొన్న ఫ్యూడల్ వ్యవస్థలో బానిస వ్యవస్థ ఏర్పడింది. మతాధిపతులు కేంద్ర ప్రభుత్వాన్ని కూలద్రోసి చిన్న చిన్న రాజ్యాలు నిర్మించుకున్నారు. ఈ భూస్వామ్య యుగంలోని ప్రజలు రక్షకుడు మెస్సయ్య పేరుతో జన్మిస్తాడని ఎదురు చూశారు.

మూడవ యుగం నవీన సామ్రాజ్య యుగం. ఈ యుగంలో థట్‌మోస్ గొప్ప విజేతగా పేరొందాడు. ఇశ్రాయేలు ప్రజల్ని ఈజిప్టు చెర నుండి విమోచించిన మోషే నవీన సామ్రాజ్య యుగానికి చెందినవాడు.

క్రీ.పూ. 1413-1377 వరకు రాజుగా ఉన్న అమెన్ హోటెప్-3 ఇశ్రాయేలీయుల నిర్గమన కాలమునకు చెందిన ఫరోగా పరిగణింపబడుతున్నాడు.

నైలునది జలాల నుండి తీయబడిన వాడే మోషే! మోషే మానవ విమోచకుడైన క్రీస్తుకు ముంగుర్తు. మోషే జన్మించిన కాలంలో ఇశ్రాయేలు ప్రజల పరిస్థితులు ఈజిప్టులో దుర్భరంగా ఉండేవి. క్రూరమైన బానిస వ్యవస్థలో ఇశ్రాయేలీయులు శ్రమలు అనుభవించే దినాల్లో మోషే జన్మించాడు.

ఇశ్రాయేలీయుల మగ సంతానాన్ని బ్రతుకనివ్వరాదని రాజాజ్ఞ. ఈ ఆజ్ఞకు భయపడి మోషే తల్లి తన కుమారుణ్ణి జిగట మన్ను కీలుపూసిన జమ్ము పెట్టెలో దాచి ఈ నైలునది ప్రవాహంలోనే విడిచింది.

ఫరో కుమార్తె స్నానం చేయడానికి ఈ గీహోను (నైలు) నదీ తీరానికి వచ్చింది. ఆ పసికందును చూసింది. కనికర పడింది. ఆశ్చర్యకరంగా ఆ బిడ్డను తన కోసం పెంచమంటూ తల్లికే యిచ్చింది. నీటిలో నుండి తీయ బడ్డాడు కనుక మోషే అను పేరు పెట్టింది. (నిర్గమ. 2:1-10)

ఈజిప్టు బానిసత్వం నుండి ఇశ్రాయేలీయులను

విమోచించే నాయకుడైన మోషే నైలునదీ జలాల నుండి తీయబడ్డాడు. అలాగే సకల మానవకోటి పాపబంధకాల నుండి అపవాది చెర నుండి విమోచించడానికి అవతరిం చిన మెస్సయ్య అయిన యేసుస్వామి కూడా నీటి నుండి తీయ బడ్డాడు.

జన్మపాపము. కర్మ పాపము లేని ప్రభువు యోర్ధాను నీటిలో బాప్తిస్మ నిమజ్జనం పొందాల్సిన అవసరం లేదు. కాని నీతి విధి నెరవేర్చబడేలాగున విమోచకుడు నీటి నుండి తీయబడాలి. అందుకు సాదృశ్యంగా ప్రభువు వారు బాప్తిస్మం పొంది నీటి నుండి తీయబడి సర్వజన విమోచకుడయ్యాడు. (మత్తయి3:13-16)

**ఖండాల ఆవిర్భావం**

మనం గత అధ్యాయంలో గీహోను (నైలునది) ఒడ్డున వెలసిన ఈజిప్టియన్ నాగరికత గురించి ప్రస్తావించుకున్నాం. ఏదేను నుండి ప్రవహించిన మిగిలిన నదులను గూర్చి ప్రస్తావించడానికి ముందు ప్రపంచంలోని నదుల ఆవిర్భావాన్ని పరిశీలిద్దాం.

ప్రపంచంలో వెలిసిన నదులన్ని ఏదేను నుండి ఉద్భవించిన నదీ పాయల నుండి ఏర్పడినవే అని చెప్పు కున్నాం. విజ్ఞాన శాస్త్రపరంగా ఇదెంత వరకు సమంజసం?- వాస్తవం? అనే ప్రశ్నలు ఏ కొందరిలోనైనా ఉదయించక మానవు.

విజ్ఞాన శాస్త్రం చెప్పేదేమంటే వేల ఏళ్ళకు పూర్వం ఈ భూమి మీద ప్రస్తుతం ఉన్నట్టు ఖండాలు లేవు. నేలంతా ఒక్కచోటే సమాకృతమై ఏకరాశిగా ఉండేది. అయితే భూగర్భంలో వచ్చిన మార్పుల ఫలితంగా ఖండాలు ఏర్పడినట్టు 'కాంటినెంటల్ డ్రిఫ్ట్ థియరీ' పేర్కొంటున్నది.

తొలుత దేవుడు సృష్టిని కలుగజేసినపుడు ఆరిన నేల అక్కడక్కడ కనబడును గాక! అనలేదు. మరేమన్నాడు? నీరంతా ఒకచోట సమకూడాలనీ, ఆరిన నేల కనబడాలనీ అన్నాడు. (ఆది 1:9)

దేవుడు ఆరిన నేలను భూమి అని, జలరాశిని సముద్ర మనీ అన్నాడు. ఒకానొక స్థలాన్ని ఎంపిక చేసుకొని ఏదేను తోట కలుగజేసాడు. ఆ తోట నుండి ప్రవహించే నదిని పుట్టించాడు. ఏదేను తోట అంటే అదేదో అర ఎకరం నేల కాదు చాలా విశాల భూభాగం. ఏదేనులో నుండి ప్రారంభమైన నది, నాలుగు పాయలైంది. భూమి నలుదిక్కులకు పరుగు లెత్తింది. (ఆది2:10)

ఏదేనులో పాపఫలితంగా భూమి శపించబడింది. అంటే శాపగ్రస్తంగా మారిపోయింది. ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు పెరిగాయి. మానవ జీవితంలో ప్రయాస ప్రారంభమైంది.

ఇలా చాలాకాలం గడిచింది. జలప్రళయం గతించింది. నోవహు వంశం నుండి తిరిగి మానవ చరిత్ర భూగోళంపై పునః ప్రారంభమైంది. అప్పటికీ నేల ఏకరాశిగానే ఉంది. నీళ్ళు ఏకరాశిగా సముద్రంగా పిలవబడుతూ ఉన్నాయి. అప్పుడే భూగర్భంలో కదలిక మొదలైనిది. నోవహు ముగ్గురు కుమారుల్లో షేము పెద్దవాడు. ఈ షేము కుమారుల్లో అర్పక్షదు ఒకడు, ఇతని కుమారుడు షేలహు. షేలహు కొడుకు ఏబేరు. ఏబేరు కొడుకు పెలెగు. ఈ పెలెగు కాలంలో ఏకరాశిగా ఉన్న భూమి ఖండాలుగా విడిపోయింది. అంటే నోవహు తర్వాత నాలుగు తరాలు గడిచిపోయాక భూమి విభజించబడింది. 'ఏబెరుకు ఇద్దరు కుమారులు పుట్టిరి వారిలో ఒకనిపేరు పెలెగు. ఏలయనగా అతని దినములలో భూమి దేశములుగా విభాగింపబడెను' ఆది. 10:25.




**ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్స్ట్) పరిచర్య**

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్స్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



# డా॥ చిక్కాల ఫ్రెడరిక్ నతనియేల్

గుంటూరు జిల్లా తెనాలి మండలం మోపర్రు గ్రామవాసి శ్రీ చిక్కాల నతనయేలుగారు ఇవాంజలిస్టుగా పనిచేశారు. వారి భార్యపేరు అన్నమ్మగారు. వారికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. 1918లో నతనయేలుగారు పరమ పదించారు.

ప్రియానందంగారు వారి జ్యేష్ట కుమారుడు. డాక్టరు మేరి బేయరు గారు. గుంటూరు కుగ్లర్ హాస్పిటల్ నడిపిస్తూ చీరాలలో ఒక డిస్పెన్సరీ ప్రారంభించారు. ప్రియానందంగారు కంపౌండర్, ఫార్మసిస్ట్, క్లార్కు, డ్రైవరుగా పనిచేశాడు.

నతనయేలుగారు చనిపోయిన తర్వాత చీరాలలో బేయరు మిస్సమ్మ నడిపిస్తున్న శరణాలయము విధవరాండ్ర కొరకైన ఆశ్రమములో పనిచేయుటకు అన్నమ్మగారు నలుగురు పిల్లలతో చీరాల వచ్చారు. అన్నమ్మగారి తమ్ముడు పేర్లి మత్తయిగారు చీరాల ఐ.యల్.టి.డి.లో కాంట్రాక్టరుగా ఉన్నారు. వారి ఏకైక కుమార్తె జెన్నమ్మగారు.

ప్రియానందంగారు యస్.యస్.యల్.సి. పరీక్ష పాసై కంపౌండర్ కోర్సు చదవటానికి రాయవేలూరు వెళ్ళి వచ్చిన తర్వాత జెన్నెమ్మగారితో 1930లో వివాహం అయినది. జెన్నెమ్మగారు చీరాల బేయరు కాంపౌండులో సెకండరీ గ్రేడు టీచర్‌గా పనిచేయనారంభించారు.

1908లో డాక్టర్ బేయర్ అమెరికన్ ఇవాంజిలికల్ లూథరన్ మిషన్ హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ రెండు తాటాకుల షెడ్‌లో, సెయింట్ మార్కు చర్చి ప్రక్కన ప్రారంభించారు. అప్పటి బ్రిటీష్ కలెక్టర్, డాక్టర్ బేయర్ చేస్తున్న సేవను గుర్తించి ఊరి బయట 29 ఎకరాల స్థలం ఇచ్చారు. దానిని ఘోషా హాస్పిటల్ అన్నారు.

1912లో మెయిన్ హాస్పిటల్ బిల్డింగ్ కట్టనారంభించారు. 1924లో పూర్తయింది. అంటే పన్నెండు సంవత్సరాలు పట్టింది. చీరాల స్థానికుడైన ఊటుకూరు సుబ్బయ్యగారు జబ్బున పడ్డారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం మిషనరీలంతా ఊటీ వెళ్ళేవారు. కాని డా॥ బేయరు ఊటుకూరి సుబ్బయ్య(కోటయ్య)గారి వ్యాధి నిమిత్తం ఎండాకాలం నీలగిరి వెళ్ళకుండా ఆయనకి వైద్యం చేసినందున ఆయన స్వస్థత పొంది కృతజ్ఞతగా హాస్పిటల్ రహదారిలో కలవటానికి అడ్డుగా వున్న తన ఏడు ఎకరాల భూమిని హాస్పిటల్‌కి ఇచ్చేశాడు. అందువలన హాస్పిటల్ మెయిన్ రోడ్డుకు చేరింది. ఘోషా ఆస్పత్రిలో ప్రసవించిన కొందరు స్త్రీలు తమ పిల్లను వదలి వెళ్తే ఆ పిల్లలకు సహాయం చెయ్యడానికి ఆమె సహోదరి మిస్. ఎమ్మా బేయరు చీరాల వచ్చారు.

1934లో బేయరు పదవీ విరమణ చేసి 1942లో చనిపోయినప్పుడు చీరాల స్థానికులు డబ్బు వసూలు చేసి ఆమె శిలా విగ్రహాన్ని చీరాలలో పెట్టాలనుకున్నారు. కాని ఆంధ్రా లూథరన్ చర్చీ వాళ్ళు ఆ పని విగ్రహారాధన క్రిందకు వస్తుందని ఒప్పుకోలేదు. కాని హాస్పటల్‌ని ఆమె పేరు మీద బేయర్ హాస్పిటల్‌గా మార్చారు.

ప్రియానందం, జెన్నమ్మగార్ల పెద్ద కుమారునికి తమ తండ్రి పేరు నతనయేలు, మొదటి మిషనరీ ఫ్రెడరిక్‌గారి పేర్లు కలసి వచ్చేటట్లు నతనయేలు ఫ్రెడరిక్‌గా నామకరణం చేశారు. ఎలిమెంటరీ విద్య చీరాల బేయరు స్కూలులో చదివి నాలుగు, ఐదు తరగతులు గుంటూరు నగరంపాలెంలోని స్టాల్ గరల్స్ స్కూలులో చదివి. ఫస్ట్‌ఫారం నుండి ఫోర్త్ ఫారం వరకు గుంటూరు యు.యల్.సి.యం. హైస్కూల్లో చదివారు. ఫిఫ్త్ ఫారం నుండి యస్.యస్.యల్.సి. వరకు చీరాల నూనె రంగనాయకులు ఆ పానకాల హైస్కూల్లో చదివి 1949-51లో గుంటూరు ఎ.సి.కాలేజీలో ఇంటర్ చదివారు. 1951-53 వరకు హైయర్ హాలులో ఉండి బి.యస్సీ చదివారు.

చిన్నప్పటి నుండి తన తల్లిదండ్రులు, పిల్లలను దైవభక్తిలో పెంచారు. ఫ్రెడరిక్‌గారి తల్లి ప్రతిరోజు కుటుంబ ప్రార్థన జరిపించేది. వారి చిన్నాయన సి.యం. దేవదానంగారు ఆంధ్రా క్రైస్తవ కళాశాల ఆవరణలోనే కాపురముండేవారు. ఆయన స్టూడెంట్ క్రిస్టియన్ మూవ్‌మెంట్‌లో ఫ్రెడరిక్‌గారు పాల్గొనేటట్లు దోహదపడ్డారు. కాలేజీలో యన్.ఐజయ్యగారు

బైబిల్ పాఠాలు ఫ్రెడరిక్‌గారి ఆత్మీయ జీవిత ఎదుగుదలను ప్రోత్సహించేవి. గుంటూరులోని సెయింట్ మాథ్యూ చర్చిలోని సహవాసం సువార్తసేవకు ప్రోత్సహించబడింది.

ఒక సంవత్సరం అన్‌ట్రైన్డ్ టీచర్‌గా చీరాల హెచ్.ఆర్. ఆండ్ పి.యం. మున్సిపల్ స్కూలులో పనిచేశారు. 1954-56 వరకు బిర్లాగారి జన్మస్థలమైన పిలోనిలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో యం.యస్సీ చదివి, 1956-77 వరకు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో జూవాలజీ లెక్చరర్‌గా పనిచేసి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంటుగా రిటైరయ్యారు.

తన మేనమామ కుమార్తె లలితాబాయ్ రాయవేలూరులో యం.బి.బి.యస్ చదువుతూ 1961లో హౌస్ సర్జన్‌గా చేస్తుండగా ఫ్రెడరిక్‌గారితో వివాహమయింది. ఆమెకు మొదటి అపాయింట్‌మెంట్ గుంటూరులోని కుగ్లర్ హాస్పిటల్లో ఇచ్చారు. 1964లో వీరికి రోమీత కుమార్తె జన్మించింది. మొత్తము నలుగురు సంతానములో ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలను ప్రభువు వీరికి బహుమతులుగా ఇచ్చాడు.

ఆంధ్రా క్రైస్తవ కళాశాలలో హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటులో పనిచేస్తూనే ఉల్ఫుహాల్‌కి, హైయ్యర్ హాల్ గన్ హాలులోను మూడుకాలేజీ హాస్టల్స్‌కి వార్డన్‌గా ఉన్నారు. కాలేజీ యన్.సి.సి.లో అనేక హోదాలలో పనిచేసి మేజర్‌గా ముగించారు.

1977లో ఎడ్యుకేషన్ లీవుపెట్టి, ప్రపంచంలో మొట్టమొదటి బైపాస్ ఆపరేషన్ చేసిన హాస్పిటల్ క్లీవ్‌లాండ్ క్లినికల్ కేన్సర్ రీసెర్చి సెంటర్, క్లీవ్‌లాండ్, ఒహాయో, అమెరికాలో పి.హెచ్.డి చేసి వచ్చారు. తర్వాత 1992 నుండి 2004 వరకు ఎమోరీ యూనివర్సిటీ, అట్లాంటా, జార్జియాలో ఎయిడ్స్ రిసెర్చి చేశారు. అమెరికాలోనే కుటుంబమంతా నివశిస్తున్నారు. భారతదేశముతో ఎక్కువ సంబంధాలు లేవు. అందరూ అమెరికాలోనే ఉన్నారు.

2004లో తన రెండవ కుమారుని వివాహము నిమిత్తము చీరాల వచ్చినప్పుడు శ్రీ యుతులు డిజ్ల ఫ్రెడరిక్‌గారు, సాధుప్రసాదరావుగారు సెయింట్ లూక్ చర్చి వద్ద ఫ్రెడరిక్ గారితో కలసి మాట్లాడారు. ఆంధ్రాలో మిషన్ హాస్పిటల్సు చాలావరకు గవర్నమెంటు ఆధీనంలోకి పోయినందున ఇప్పుడు బేయర్ ఆస్పత్రిని ఎవరో ఒకరు త్యాగపూరితమైన మనస్సుతో దాన్ని మరలా నడిపించకపోతే గవర్నమెంటు వారి పరమైపోతుంది. మీ యింట్లో అందరూ డాక్టర్లే మీ భార్య, పెద్దమ్మాయి, రెండవ కుమారుని భార్య మొత్తం నలుగురు డాక్టర్లు మీ యింట్లో ఉన్నారు. మీరు ఈ పని చేపట్టాలని కోరారు. ఆయన ఆలోచిస్తాను అని అమెరికా వెళ్ళి అక్కడ చీరాల ఆస్పత్రి పునరుద్ధరించే విషయం చెప్తే కొందరు నీకేమైనా పిచ్చి పట్టిందా? అన్నారు.

2005 ఆగష్టులో 1955లో లలితమ్మ స్టూడెంటుగా చేరి 50 సంIIలు పూర్తయిన సందర్భమున మెడికల్ చేరిన స్టూడెంట్సు ఫిఫ్టి ఇయర్స్ రియూనియన్ ఆఫ్ 1955 బ్యాచ్ ఫ్రెడరిక్‌గారు హాజరయ్యారు. అప్పుడు రాయవేలూరు ఆస్పత్రి వారితో బేయరు హాస్పిటల్ సంగతి ప్రస్తావిస్తే వారు కొంత సహాయం అందిస్తామన్నారు. తరువాత అమెరికా వెళ్ళి ఫ్రెడరిక్‌గారి కుటుంబము వారు హాజరయ్యే చర్చి వారితో సంప్రదించారు. వారు కొంచెం ప్రోత్సాహకరంగా మాట్లాడారు. తర్వాత అక్కడే చీరాల మెడికల్ ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్టు ఇన్ కార్పోరేషన్ స్థాపించారు. అమెరికాలోని స్నేహితులు, బంధువులు దానికి సహకరించారు.

అట్లాంటా తెలుగు క్రైస్తవ సమావేశము 1995లో ప్రారంభించి, దానికి ప్రెసిడెంరట్‌గా ఉన్నారు. చీరాలలో బేయరు ఆస్పత్రి తిరిగి ప్రారంభించిన తర్వాత వారికి ప్రభువు ఇచ్చిన దర్శనము నెరవేరుటలో ఎదురైన అనేక ఇబ్బందులన్నీ ప్రభువే తొలగించాడు. టాబర్నికల్ స్కూల్ ఆఫ్ ఇవాంజలిజమ్ స్కూలును ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజీ హైదరాబాదు వారికి అనుసంధాన పరిచారు. ఈ విధంగా సువార్త సేవ కూడా ప్రారంభించారు.

2009 ప్రారంభంలో పులివెందుల నుండి శ్రీ రాజారెడ్డి మెమోరియల్ హాస్పిటల్ మేనేజర్ శ్రీసామ్యేల్‌జాన్‌గారు నాకు ఫోనుచేసి సాయంకాలం ఒంగోలు నుండి పులివెందుల వెళ్ళే బస్సులో ఒక టిక్కెట్టు రిజర్వు చేసి చీరాల నుండి వచ్చే డాII నతనయేలు ఫ్రెడరిక్‌గారికి ఇచ్చి బస్ ఎక్కించండి అని అడిగారు. ఆ పని నేను నెరవేర్చినందున ఈ శ్రేష్టమైన సాక్ష్యము మా పాఠకులకు అందించగలిగాము.

# మదర్ తెరీసా

1958వ సంవత్సరానికి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సిస్టర్స్ సంఖ్య 86కి చేరింది. శిశుభవన్‌లో వందమంది పిల్లలను సంరక్షిస్తున్నారు. కాళీఘాట్ హోమ్ ఫర్ డయింగ్‌లో వంద మందికి సేవ చేస్తున్నారు. ఎవరైతే చనిపోయే స్థితిలో అక్కడకు తేబడ్డారో వాళ్ళు తేరుకుని, స్వస్థత పొంది వెనక్కి పోయిన వారు ప్రతి సంవత్సరం సగమైనా ఉంటారు. సిస్టర్స్ పద్నాలుగు స్కూల్సులో వందలమంది పిల్లలకు చదువు చెబుతున్నరు. కలకత్తా కార్పోరేషన్ వారు మదర్ తెరీసా సేవ వెనుక గట్టి సహకారం అందిస్తున్నారు. ఏదైనా ప్రాంతంలో వందమంది పిల్లలున్నారంటే వారికి ఒక అద్దె భవనం కావలసిన బ్లాక్‌బోర్డ్స్, చాక్‌పీసెస్ తగినన్ని అందిస్తున్నారు. అవసరమైన చోట మంచినీటి నాళాలు వేయడం వలన రక్షిత మంచి నీరు ఆ ప్రాంతంలో అందించ బడుతుంది. చెరువులలో నిలవున్న నీటి వలన కలిగే జబ్బులు తగ్గుతున్నాయి. చంటిబిడ్డలు, పిల్లలు, తల్లులు, కుష్ఠువ్యాధి గ్రస్తులు వీరందరికి పౌష్ఠికాహారమైన పాలు సరఫరా చేయబడుతుంది. మొబైల్ లెప్రసీ క్లినిక్ ద్వారా వెయ్యికి పైబడి కుష్ఠురోగులకు చికిత్స చేస్తున్నారు. కలకత్తానగర శివారు ప్రాంతమైన తితాఘర్‌లో కుష్ఠురోగులకు పెద్ద డిస్పెన్సరీ ప్రారంభించాలని ప్రయత్నాలు మొదలయ్యాయి.

మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ప్రారంభించి పది సంవత్సరాలు కావస్తుంది. ఈ సంస్థ నిరుపేదలైన వారికి వారి బలీయమైన ప్రేమ పంచిపెడుతున్నట్లు నిరూపించ బడిందా? కలకత్తా ఆర్చ్ బిషప్‌గారు ఈ సంస్థ సేవా గృహాలను బయట కూడా స్థాపించాలని కోరుకుంటున్నారా? అని మదర్ తెరీసాను అడిగినప్పుడు దేవునికే తెలుసు అని వినమ్రతతో జవాబిచ్చారు. యేసుప్రభువు వైపే చూస్తు ఆయన చిత్తానికి లోబడి ముందుకు వెళ్ళుటయే ఆమెలో వినమ్రత.

1939 సం॥ నుండి రోమన్ క్యాథలిక్స్‌కు కావలివానిగా ఉన్న పయస్×॥ పోప్‌గారు అక్టోబర్ 1958లో మరణించారు. ఆయన స్థానంలో వెనైస్ ఆర్చ్ బిషప్‌గారైన కార్డినల్ ఏంజిలో రోంకాలిగారు పోప్ అయినారు. ఆయన డెబ్బైఆరు సం॥ల వయసులో ఏమి చేస్తారు ఒక నామకార్థ పోప్‌గా ఉంటారా? అని అయిదు పది సంవత్సరాలు ఉంటాడేమో, ఈ అయిదు పది సంవత్సరాలు ఏమి జరిగేది ఉండదని అందరూ అనుకుంటున్నారు. పోప్‌జాన్××॥॥గా ఆయనకు పేరు పెట్టుకున్నారు. ఆర్చ్‌బిషప్ పెరియర్‌గారు అప్పటికి 83 సం॥ల వయస్సులో పోప్‌జాన్××॥॥ ఏమీ చేయలేదని అనుకోవద్దు. దేవుడు ఆయన దగ్గర మాట్లాడతారు. అది పెరియర్‌గారి విశ్వాసము. 1959లో ఆర్చ్‌బిషప్‌గారు మదర్ తెరీసాను పిలిచి, మదర్ మీ సంస్థలో వందమంది సిస్టర్స్ ఉన్నాగాని ఇంకా సంస్థకు పది సంవత్సరాలు నిండలేదు. ముందు ముందు కలకత్తా బయట ఒకటి రెండు స్థలాల్లో విస్తరించడానికిగల అవకాశాన్ని పరిశీలించండని చెప్పారు. అందుకు మదర్ తెరీసా ఛోటా నాగ్‌పూర్‌కు రైలు ఎక్కారు. నోవాతొలి, మహోదమ్ ప్రాంతాలకు పారిష్ ప్రీస్ట్‌గా ఉన్న ఫాదర్ హ్యారిసన్‌గారు మదర్ తెరీసా సేవను పెంపొందించ డానికి నిర్విరామ కృషి సలిపినారు. ఒకేసారి పదిమంది హిందీ మాట్లాడే అభ్యర్థులను మదర్ తెరీసా సేవకు పంపించారు. ఆర్చ్ బిషప్ పెరియర్‌గారు 1960లో పదవీ విరమణ చేస్తున్నారు. 85 సం॥ల వయసు వరకు ప్రభువు సేవలో కొనసాగడం దేవుడు కల్పించిన సదావకాశం. మదర్ తెరీసా సేవ ఎలా ముందుకు సాగాలో ఆర్చ్ బిషప్ పెరియర్‌గారు ముందుగా దృష్టించి ఆమెకు సలహాలిచ్చే వారు. ఆమె సేవపట్ల ఆయనకున్న మక్కువ ఎంత గొప్పది గదా అని మదర్ తెరీసా రైలు ప్రయాణంలో గుర్తు చేసుకున్నారు. కలకత్తా ఆర్చ్ బిషప్ పరిధి దాటి వేరే ప్రాంతంలో మదర్ తెరీసా పేదల సేవను అభిలషించే బిషప్ గారి నుండి యోచన వస్తే మదర్ స్వయంగా వెళ్ళి అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుంటారు. మొదటగా తన సిస్టర్స్ కడు బీదలైన వారికి మాత్రమే సేవ చేయడానికి అవకాశము ఉన్నదా అని చూస్తారు. రెండవదిగా తన సిస్టర్స్ పనిభారంతో ప్రార్థించుకునే సమయం లేనివారిగా ఉండకూడదు. అంటే ప్రార్ధనకు మొదటిస్థానము మూడవదిగా ఒక ప్రీస్టు దృఢమైన విశ్వాసముతో కూడిన సద్గుణము సుశీలుడు సన్మార్గుడై తన సిస్టర్స్‌కు ఆత్మ బలముతో ఆరాధన యధావిధిగా జరిగించు లాగున ఏర్పాటు ఉండాలి. ఆఖరుగా ఆ సేవా గృహాన్ని నడిపించుటకు కనీసం ఆరుగురు సిస్టర్స్ తన వద్ద నుండి వెళ్ళుటకు ఉండాలి. ఇవన్నీ అనుకూలించినపుడు మాత్రమే ఆ ప్రాంతంలో సేవా గృహం ప్రారంభించబడుతుంది. ఛోటా

నాగ్‌పూర్‌లో మొట్టమొదటి సేవాగృహం కలకత్తా ఆర్చ్‌బిషప్ పరిధి వెలుపల ప్రారంభించబడింది.

పోప్‌పాల్××IIIగారు మూడు అంశాలను విస్తృత పరిచేందుకు మహా వాటికన్ సభను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవి 1) ఆత్మ సంబంధమైన చేతనత్వము, 2) క్రైస్తవ ఐక్యత 3) ప్రపంచశాంతి. చరిత్రలో మొదటిసారి దగ్గర దగ్గర మూడువేలమంది బిషప్స్ అందులోను ఎక్కువమంది యూరపుఖండము బయట నుండి వారి వారి సొంత ప్రాంతాలకు బిషప్‌గా చేస్తున్నవారు ఈ సభకు హాజరు అవుతున్నట్లు ఫాదర్ వాన్ ఎగ్జిమ్‌గారు మదర్ తెరీసాకు చెప్పారు. వందల మంది క్యాథలిక్ వేదాంతి పండితులు, క్యాథలిక్స్ కాని వారిని కూడా ఈ సభకు వచ్చి పాల్గొనాలని ఆహ్వానం పంపారు. దేవుని సేవకుడైన పోప్ ముసలితనంలో ఏమీ చేయలేడని వదంతిని ప్రక్కనపెట్టి ఆర్చ్ బిషప్ పెరియార్‌గారు చెప్పినట్లు దేవుడు పోప్ పాల్××IIIగారి ద్వారా తన పని చేయించుకుంటాడనేది మదర్ తెరీసా గుర్తు చేసికొని సంతోషించారు.

1950 సం॥ నుండి పది సంవత్సరాలలో భారతదేశంలోని అనేక మార్పులను మదర్ తెరీసా గమనిస్తున్నారు. ముస్లీంలు తమకు ఇష్టమున్నా లేకున్నా పాకిస్తాన్ విడిపోయిన తర్వాత జవహర్‌లాల్ నెహ్రూగారి నేతృత్వంలో భారతీయ రాజ్యాంగం 26, జనవరి 1950న ఆచరణలోకి వచ్చింది. గణతంత్రరాజ్యంగా భారతదేశం ఆ రోజున ఆవిర్భవించింది. కొత్త రాజ్యాంగంలో అంటరానితనం పాటించటం నేరమని చేర్చారు. లింగబేధం లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించారు. దేవుని దయతో పేద వారు కూడా అందరితో సమానందా దేశ పరిపాలనలో తమ వంతు పాత్రను పోషించడానికి వారికి ఓటు హక్కు ఇవ్వబడింది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. బ్రిటీష్‌రాజు నుండి స్వతంత్ర భారతదేశము యొక్క దిశను నిర్ధారించే బాధ్యత ప్రధానమంత్రిపై ఉంచాడు. మొదటి సంవత్సరమే దక్షిణాన కరువు, అస్సాంలో భూకంపం, వరదలు సంభవించాయి. ఆనాటి ప్రపంచ ఉద్రిక్తలలో ఉన్న కమ్యూనిస్టులకు వెస్టర్న్ డెమాక్రసీస్ అగ్రరాజ్య పోరులో భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా ఉండుట వలన రష్యా నుండి, అమెరికా నుండి సహాయం వచ్చింది. కాని కమ్యూనిస్టు చైనా నుండి సరిహద్దు వివాదంతో ఉద్రిక్తలు వస్తూనే ఉన్నయి. వీటన్నిటికి ఎదురు నిలిచి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ తన సేవా నిరతితో ముందుకు వెళ్తూ ఉంది. అదే యేసుప్రభువు ప్రేమ లోకానికి విస్తృతం చేయుట.

1960లో రాంచీలో క్రొత్త సేవా గృహాన్ని ప్రారంభించారు. సిస్టర్స్ వారి సామానుతో బయలుదేరే ముందు పాటలు పాడి ప్రార్ధనలు చేశారు. మదర్ తెరీసా తన ప్రత్యేక ప్రార్ధనలు ముగించి సేర్దా రైల్వేస్టేషను నుండి వారికి వీడ్కోలు చెప్పారు. ఆ సంవత్సరం అది మొదటి యత్నము. యేసుప్రభువు జన్మతో మేరీమాత ప్రపంచాన్ని సంతోషాన్ని తెచ్చినట్లు, ఈ సిస్టర్స్ యేసుప్రభువు ప్రేమను తోడుకొని పేదవారి జీవితాల్లో సంతోషాన్ని నింపడానికి బయలుదేరారు. అదే సంవత్సరం ఢిల్లీ, ఆగ్రా, ఝాన్సీలో మదర్ సేవాగృహాలను ప్రారంభించారు. వాటిలో ఢిల్లీ శిశుభవన్ ప్రారంభోత్సవానికి గొప్పవారు హాజరయ్యారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆయన ఆప్తమిత్రుడు హోంమంత్రి అయిన కృష్ణమోహన్ హాజరయ్యారు. ఇంతమంది గొప్పవారి మధ్యలో మదర్ తెరీసా తన ప్రభువును మరువలేదు. మనమందరం ఈ గృహము యొక్క యజమాని, సంరక్షకుడైన యేసుప్రభువుకు వందనాలు చెల్లిద్దాము అన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ రెండు చేతులు జోడించి ప్రభువుకు వందనాలు చెల్లించాడు. మదర్ తెరీసా అక్కడ అనాధ చిన్నబిడ్డలతో నెహ్రూ గారిని పూలమాలలో సత్కరించారు. అయ్యా, మేము చేస్తున్న సేవ గురించి వివరించమంటారా అని నెహ్రూగారితో అన్నప్పుడు, మదర్ నాకు అన్నీ తెలుసు, అందుకే ఇక్కడున్నాను. మీరు ఈ బిడ్డల బాగోగులను చూడండి ఏదో ఒకరోజు ఈ బిడ్డలలో ఒకరు ఈ దేశ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఎంత గొప్ప ఆశ. ప్రభువుకు అసాధ్యమైనదేమైనా ఉన్నదా? బరాక్ ఒబామా ప్రసిడెంట్ ఆఫ్ అమెరికా అవుతారని ఎవ్వరైనా ఊహించారా? మనందరం ప్రార్థిస్తే ప్రభువు ప్రణాళికలో అలాంటి అవసరముంటే ఆనాటి నెహ్రూ ఆశ నెరవేరుతుందేమో. ఇందిరాగాంధీతో మదర్‌కు మంచి పరిచయం ఉండేది. ఆమె ద్వారానే నెహ్రూగారికి తన సేవ వివరాలు అంది ఉండవచ్చు. కమలా నెహ్రూ చనిపోవడంతో ఇందిరా గాంధీని పెంచడంలో నెహ్రూగారు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. 43సం॥ల వయస్సులో ఇందిరాగాంధీ నైపుణ్యంగల రాజకీయవేత్తగా ఎదిగారు. నెహ్రూగారి ఆరోగ్యం విషమిస్తే ఆమె ప్రధానమంత్రి అవుతారని ప్రజలంతా అనుకుంటున్నారు. అలా జరిగితే దేశప్రధాని మదర్ తెరీసాకు తెలిసినవారవుతారు.

పెద్ద కథ

# విశ్వాసంలో ఓ మెట్టు

44

భార్య సావిత్రితో కలసి నర్సరావుపేటకు బయలు దేరాడు సామ్యేలు. మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఆరార్కేగారి మీటింగులు ఏర్పాటైనవి. మొదటి సభకు వెళ్ళినప్పుడు స్టేజి మీద ఇరవై కుర్చీలు వేశారు. సామ్యేలును స్టేజిమీద కూర్చోమన్నారు. అందుకు సామ్యేలు సమ్మతించ లేదు. క్రిందనే కూర్చుని ప్రసంగించటానికి మాత్రం పైకి వస్తానన్నాడు. కాని వారు ససేమిరా ఒప్పుకోలేదు. అయితే ప్రజలకు ఎదురుగా కాక ఒక ప్రక్కగా కూర్చోనిస్తేనే పైకి వస్తానన్నాడు. సరే పైన స్టేజి మీద కూర్చున్న సామ్యేలు స్టేజి మీద కూర్చున్న వారందరిని చూశాడు. వీరందరు ఎందుకు పైన కుర్చీలలో కూర్చున్నారో అర్థంకాలేదు. స్టేజి మీద కుర్చుంటే మిగిలిన వారందరిలో ప్రత్యేకమైన అర్హతలు ఉన్నాయని అనుకుంటారు. ప్రజలు అనుకోవాలి అని వారు అనుకుంటున్నారు. అసలు స్టేజి మీద వారిని ఎందుకు కూర్చోబెట్టారు. లేకపోతే వాళ్ళని అలా కూర్చోబెట్టకపోతే వారు ఈ మీటింగులు సవ్యంగా జరగనివ్వరు అని భయం. చిన్న మనసు కలిగిన పెద్ద మనుష్యులు అనుకున్నాడు సామ్యేలు.

దియ్యా ప్రసాదరావుగారు పాటలు పాడుతున్నారు. పది గంటలకు ఆరార్కేమూర్తిగారు స్టేజి మీదకు వచ్చారు. రాగానే సభ నిర్వాహకునితో ఏదో మాట్లాడబోతే ఆయన సామ్యేలు వైపు చూపించాడు. మూర్తిగారు సామ్యేలును తన ప్రక్కన కూర్చోమని సైగ చేశాడు. సామ్యేలు లేచి వెళ్ళి మూర్తిగారి ప్రక్కన కూర్చున్నాడు. 'ఇంతకు ముందు మనం ఎప్పుడైనా కలుసుకున్నామా?' అని అడిగాడు మూర్తిగారు. 'రెండుసార్లు కలుసుకున్నాము సార్. నాలుగు సంవత్సరాల క్రితం గిద్దలూరు గెస్ట్ హౌస్‌లో మీ ప్రక్క సూట్‌లో నేనున్నాను, మరోసారి విజయవాడ రైల్వే స్టేషన్‌లో నా స్నేహితునితో మీ దగ్గరు వచ్చాను. కాని నేను మీతో మాట్లాడలేదు' అన్నాడు సామ్యేలు.

'ఎందుకని? నాతో మాట్లాడటం ఇష్టం లేదా?' అన్నాడు మూర్తిగారు. 'మీ రేడియో ప్రసంగం ప్రతి సాయంకాలం తప్పక వింటాను. ఎప్పుడో ఒకసారి ఈవిధంగా దేవుని సహాయంతో మిమ్మల్ని కలుసుకుని మాట్లాడతానని నమ్మేవాడిని' అన్నాడు సామ్యేలు. దియ్యా ప్రసాదరావుగారి పాటల క్యాసెట్‌ను మూర్తిగారు ప్రారంభించారు. తర్వాత అద్భుతమైన ప్రసంగం. యేసు నీ ప్రభువు అని ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా ప్రతిరోజు సాయంకాలం రేడియోలో విన్న ప్రసంగాలకి వినూత్నంగా కొనసాగింది.

ఆయన ప్రసంగించటం ప్రారంభించగానే సామ్యేలు క్రిందకు దిగి స్నేహితుడు కోటేశ్వరరావు ప్రక్కన కూర్చున్నాడు. మరుసటిరోజు మూర్తిగారు ఉన్న లాడ్జి రూములో కలుసుకుని చాలా విషయాలు మాట్లాడుకున్నారు. మూడు రోజుల సభల అనంతరం ఒంగోలు వచ్చిన సామ్యేలు తన తమ్ముడు జోసెఫ్‌తో మాట్లాడుతూ ఈ సారి సంఘ వార్షికోత్సవాలలో మూర్తిగారిని ఒంగోలు పిలిపిద్దాము అని చెప్పాడు.

తమ్ముడు జోసెఫ్ పరిశుద్ధత అనే మాసపత్రికను క్రొత్తగా ప్రారంభిస్తూ, పత్రికకు ఏదైనా ఒక ప్రసంగం వ్రాయమని అడిగాడు సామ్యేలును. కాని మొదట్లో విముఖత చూపించాడు సామ్యేలు. 'ప్రసంగం చెప్పటమే కాని ఎప్పుడూ వ్రాయలేదు. నాకు వ్రాయటం చేతకాదు' అన్నాడు కాని చివరికి వ్రాస్తానని చెప్పాడు సామ్యేలు.

అంతకు ముందు ఎన్నడు ఏ పత్రికకు వ్రాయని సామ్యేలు ఏమి వ్రాయాలా అని ఒక వారం రోజులు ఆలోచించాడు. తమ్ముడు జోసెఫ్ రెండు మూడు సార్లు ఒత్తిడి చేయడం వల్ల సండేస్కూలు టీచర్లు గుర్తొచ్చారు. ప్రతి గ్రామంలోలోనూ, పట్టణాలలోనూ సండేస్కూలు నడిపించ టానికి చిన్నపిల్లల వద్దకు ఎవరినో ఒకరిని పాస్టరుగారు పంపిస్తుంటారు. ఆ టీచరుకి బైబిలు కథలు అంతంత మాత్రంగా తెలుసు. అందువల్ల చిన్నపిల్లల హృదయాలలో బైబిలులోని సంగతులు అన్నీ అబద్ధాలుగా చెప్పబడినందున వారి హృదయాల్లో అబద్ధపు పునాది వేయబడుతుంది. ఈ విషయం వ్రాయనారంభించి సామ్యేలు కలం యాకోబు అంటే మోసగాడు అని చిన్న పిల్లలకు బోధిస్తారు. యాకోబు అంటే

బైబిలు ప్రకారం మడిమెను పట్టుకొనిన వాడు అని వ్రాయ మొదలుపెట్టి ఎంత వ్రాశాడో సామ్యేలుకు తెలియదు. మొత్తానికి ఇరవై పేజీల దాకా వ్రాసి పరిశుద్ధత ఎడిటర్‌కి ఇచ్చి వచ్చాడు. తర్వాత ఆ సంగతి మర్చిపోయాడు. కాని పత్రికలో ప్రింటు అయిన తర్వాత తను వ్రాసినది చదివి తనే ఆశ్చర్యపోయాడు. తను బాగానే వ్రాశాను అనుకున్నాడు. తరువాత నెలలో పత్రిక ఎడిటర్ చిత్తజల్లు రమేష్ సామ్యేలు దగ్గరకు వచ్చి ఈ నెలలో కూడా మీరు వ్రాసిన 'మడిమెను పట్టుకొనినవాడు' తగ్గింది కొంచెం వ్రాయండి అని అడిగాడు. మరలా వ్రాసి రమేష్‌కి ఇచ్చాడు.

ఒకరోజు లాయర్ వేమూరి ఆంజనేయులు కబురు చేస్తే ఆయన ఇంటికి వెళ్ళాడు. 'నిన్న కోర్టుకు హాజరు కాలేదేమి?' అని అడిగాడు. 'మా ఇంటి దగ్గర్లోనే ఉండే మంచి మాస్టారు స్వర్ణ జ్ఞానసుందరంగారు మరణించారండీ, అందువలన మరచిపోయాను' అన్నాడు సామ్యేలు.

'జడ్జిగారు నీకు నాన్‌బెయిలబుల్ వారెంటు ఇచ్చారు. కనుక పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టి ఎల్లుండి వాయిదాకి కోర్టుకు తీసుకొని వస్తారు కనుక ఎల్లుండి దాకా ఎక్కడైనా ఉండు ఎవరికీ కనబడవద్దు. అయితే ఎల్లుండి ఉదయం పది గంటలకల్లా నేరుగా కోర్టుకు వచ్చి నాకు కనిపించు' అన్నాడు. సామ్యేలు నేరుగా ఇంటికి వచ్చి వ్రాస్తూ కూర్చున్నాడు. కాని ఆ రెండు రోజులు పోలీసు వారు ఇంటికి రాలేదు.

వాయిదా రోజున కోర్టుకు వెళ్తే 'జడ్జీగారికి కనబడి దండంపెట్టి ఆయనకు దగ్గర్లో నేల మీద కూర్చో' అన్నాడు సామ్యేలు. అలానే కూర్చున్నాడు సామ్యేలు. అయితే ఈసారి కోర్టులో బెంచిక్లర్కు డ్యూటీలో ఏమి చేస్తుంటారు. జడ్జిగారు ఒక ముద్దాయిని పిలిచిన తర్వాత ఆయన ఎలా రియాక్టు అవుతుంటాడు అన్నీ పరిశీలనగా చూడటానికి వీలయింది. తర్వాత సామ్యేలు పేరు పిలిచినప్పుడు లేచి బోనులో నిలుచున్నాడు సామ్యేలు. ఆరోజు మరి కొంతమంది సాక్షులను విచారించి మరలా వాయిదా వేశాడు.

తర్వాత వాయిదా రోజున లాయరును కలిశాడు సామ్యేలు. లాయరుగారు ఒక కాగితం సామ్యేలుకిచ్చి రేపు చివరి వాయిదా జడ్జిగారు నీవేమైనా చెప్పుకుంటావా అని అడిగితే ఈ కాగితం ఇవ్వు అన్నాడు. సామ్యేలు ఆ కాగితం తీసుకొని చదివి 'సారీ ఇదంతా అబద్ధం కదా! ఎలా ఇచ్చేది' అన్నాడు. 'ఇది నువ్వు ఇవ్వకపోతే కేసు కష్టమవుతుంది' అన్నాడు. 'పరవాలేదు లేండి' అన్నాడు సామ్యేలు. సామ్యేలు వాయిదాకి వెళ్ళినప్పుడు జడ్జిగారు సామ్యేలును చూసి 'నీవేమైనా చెప్పుకుంటావా?' అని అడిగాడు. 'ఏమీ లేదు సార్' అన్నాడు సామ్యేలు. బయటకు వచ్చిన తర్వాత లాయరుగారు 'ఈసారి జడ్జిమెంటు, వచ్చేటప్పుడు నాలుగొందలు తీసుకురా అన్నాడు. నేనిచ్చిన కాగితం నువ్వు ఇవ్వలేదు కదా! నీకు శిక్ష పడవచ్చు. బెయిల్ తీసుకోడానికి డబ్బులు కట్టాలి' అన్నాడు.

'దేవుడు నాకు శిక్ష విధిస్తే జైలుకు వెళ్తాను కాని, బెయిల్ తీసుకోను సార్' అన్నాడు సామ్యేలు. 'దేవుడు కాదయ్యా నీకు జడ్జిమెంటు చెప్పేది జడ్జిగారు' అన్నాడు. సామ్యేలు ఇంటికి వచ్చాడు. వాయిదా రోజుకు కోర్టుకు వచ్చేటప్పుడు ఎవరికీ ఏమీ చెప్పలేదు. తను ఇంటికి వస్తాడో, జైలుకి వెళ్తాడో తనకే తెలియదు కదా! ఏది ఏమైనా దేవుని చిత్తము నెరవేర్చ బడుతుంది అనుకున్నాడు విశ్వాసంతో పనేముంది, విశ్వాసం నిరీక్షింపబడేదే కాని ముందుగా తెలియపరచబడేది కాదు గదా! విశ్వాసం పరీక్షించబడేటప్పుడు నిశ్చలంగా నిశ్చింతగా ఉన్న వాడే యధార్ధంగా విశ్వాసి అవుతాడు. అయినా అందరూ మనుష్యులే గదా!

'అలా వున్నారేంటి?' అడిగింది సావిత్రి. 'ఎలా ఉన్నాను?' అన్నాడు సామ్యేలు. 'దిగులుగా' అంది. ఆమెకి ఈ కేసు విషయం కొంచెం కూడా తెలియదు. ఆమెకే కాదు ఈ పేటలోని వారెవ్వరికీ తెలియదు. సాయంకాలం ఇంటికి రాకపోతే అప్పుడు సావిత్రికి పిల్లలకి, పేటలోని వారికి, పేపరు వారికి, ఆ తర్వాత తనకు సహాయం చేయని సర్కిలు ఇన్స్‌పెక్టరుకి కూడా తెలిసిపోతుంది అనుకుంటూ కోర్టులోనికి రాగానే ఒక వ్యక్తి వచ్చి 'మీ జడ్జిమెంటు ఈ రోజే కదా!' అన్నాడు. 'ఔను, జడ్జిమెంటు చెప్పారా?' అన్నాడు సామ్యేలు. అప్పుడు అర్ధమైంది సామ్యేలుకు. డబ్బులు ఇస్తే ముందుగానే జడ్జిమెంటు తెలుస్తుందని. కాని అలా తెలుసుకోవడం దేవుని చిత్తము కాదు. దేవుడు తనను ఏమి చేసినా అందుకు సిద్ధపడి ఉండాలి గదా అనుకొని అవసరం లేదు అన్నాడు.

క్విజ్

# మే నెల ప్రశ్న? 54

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచుటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. అనేకమంది స్త్రీలను వివాహమాడిన దావీదుకు బైబిల్లో భార్యగా పిలువబడినదెవరు?**

**2. సమూయేలు న్యాయాధిపతి, ప్రవక్తగా ఉండెను. ఇశ్రాయేలులో ఏ గోత్రమునకు చెందినవాడు?**

**3. ఇశ్రాయేలీయులలో సముయోచిత జ్ఞానము కలిగి వున్నవారు చేయదగినదేదో ఎరిగియున్న అధిపతులు కలిగియున్న గోత్రము ఏది?**

**(రెండవ రాజులు గ్రంథము నుండి)**

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| డా॥ పి. హుస్సేనయ్య | బెస్తవారిపేట | 1000 |
| బిషప్ డా॥యం.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ వై. ప్రసాదరావు | విజయవాడ | 1000 |
| బ్రదర్ స్టాలిన్ | కావలి | 1000 |
| కుమారి పి. కృపకుమారి | మచిలీపట్నం | 1000 |
| అపో. ఎబినెజరు | హైదరాబాద్ | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| డా॥బాబు డేవిడ్ లివింగ్‌స్టన్ | మార్కాపురం | 500 |
| రెవ. థామస్ అజరయ్య | హైదరాబాద్ | 500 |
| శ్రీ కె. నిరీక్షణకుమార్ | విజయవాడ | 300 |
| రెవ. థియోఫిలాస్ | పులివెందుల | 300 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీమతి నయోమి | తెనాలి | 200 |
| శ్రీ రాఘవేంద్ర | చీరాల | 200 |
| శ్రీ ఆనందం జంగాల | | 200 |
| శ్రీ టి. సుధాకర్ | చీరాల | 150 |

**ఏప్రిల్ నెల ప్రశ్నలకు జవాబులు :**

**జవాబు:**

1. చేతికి చిక్కన శత్రవులను (సిరియనులను) సత్కరించి వదలి వేయుమని ఎలీషా చెప్పినందున రాజుకు కోపం వచ్చెను

2. మనష్షే (2రాజులు 23:26)

**జవాబులు వ్రాసిన వారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి సంపూర్ణ సాల్మన్‌రాజు, నర్సరావుపేట**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేలు, నర్సరావుపేట**


## కొడవటికంటి రచనలు



పుష్పాంజలి పబ్లికేషన్స్

# ఇది పరిశుద్ధాత్మయేనా లేక కర్ణపిశాచా? 5

**(బైబిలు ఉపదేశిని - బైబిల్ కౌన్సిలింగ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా)**

యేసు తన శిష్యులను గురించి యిలా చెప్పాడు, "నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు", యోహాను 10:28. అయితే అది చాలదన్నట్టు యేసు ఇంకా ఇలా చెప్పాడు, "వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలో నుండి యెవడును వాటిని అపహరింప లేడు." యోహాను 10:29. మనము ఇది వరకే మన స్వాస్థ్యమును గూర్చి హామీని పొందియున్నాము. మరియు మనము పూర్తిగా దేవుడు సంపాదించుకున్న ప్రజలమై యున్నాము, మరి అప్పుడు మనమింకా ఎక్కువగా దేవుని సంపాదించుకోవాలని ఎలా చెప్పగలం.

**4. మన క్రైస్తవ జీవితంలో, పరిశుద్ధాత్మ మనల్ని ఎలా అధికాధికంగా సంపాదించుకొంటాడు?**

పరిశుద్ధాత్మ మనల్ని రెండు విధాలుగా అధికంగా సంపాదించుకొంటాడు! మొదటిగా మనము అవిధేయులమైనప్పుడు, పరిశుద్ధాత్మ మనలో అపరాధభావం కలిగించి తిరిగి మనల్ని క్రీస్తు చెంతకు లాగుతాడు (యోహాను 16:7,8). కాబట్టి మనం క్రైస్తవులమైన తరువాత కూడా పరిశుద్ధాత్మ, మనం పాపం చేయకుండ ఆపుటకు సహాయపడతాడు!

రెండవదిగా, మనం విధేయులమైనప్పుడు పరిశుద్ధాత్మ "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" లను మనలో నింపుట ద్వారా మనల్ని అధికంగా సంపాదించుకొంటాడు, గలతీ 5:22. మనుష్యులు నిజమైన పరిశుద్ధాత్మను కలిగియున్న యెడల వారిలో ఈ ఫలము కనబడుతుంది! ఒకని జీవితంలో నిజమైన ఆత్మ ఉన్నదనడానికి ఇంతకంటె మెరుగైన పరీక్ష గురించి నాకు తెలియదు. మంచి చెట్లు మంచి ఫలాలనిస్తాయి! మనము పరిశుద్ధాత్మతో నింపబడక పోతే ఈ జాబితాలోని ఫలాలు ఫలించము. అన్య భాషలు మాటలాడుట, లేక ఆత్మలో వధింపబడుట అనేవి ఎన్నడు పరిశుద్ధాత్మ ఫలాల జాబితాలో లేవు!దీనికి భిన్నంగా కర్ణపిశాచి, మనల్ని మన పాపం గురించి మంచిగా భావించుకొనునట్లు చేస్తాడు, అందుచేత మనం పాపం చేస్తూనే ఉంటాం. కర్ణపిశాచి మంచిని చెడు అని, చెడును మంచి అని అంటాడు.

**ఇప్పుడు, మధురైలో "ఆత్మలో వధించుట"ను గురించి నేను చెప్పిన కథను గురించి తిరిగి ఆలోచిద్దాం**

ఇది కూడ ఒక ముఖ్యమైన ప్రశ్నే. ఇలా "వధించు" వారిలో మిక్కిలి ప్రసిద్ధి పొందిన వాడు బెన్ని హిన్, ఆయన, ప్రత్యేకంగా మనుష్యులను "ఆత్మ వశులను" చేసి పడిపోవునట్లు చేయడంలో దిట్ట. తన శక్తి ఎక్కడిదని చెప్పుకొంటాడో మీకు తెలుసా? ఈ శక్తిని సంపాదించడానికి తాను క్యాత్రిన్ కుల్ మన్ సమాధి యొద్దకు వెళ్ళానని ఆయనే ఒప్పుకొన్నాడు. ఇది ఏ రకమైన శక్తి అవుతుంది? ఇటువంటి శక్తి పరిశుద్ధాత్మ నుండి కలిగినదా లేక "కర్ణపిశాచి" నుండి కలిగినదా? ఈ శక్తి నిజ దేవుని ఆరాధిస్తున్నదా లేక దేవుని వలె నటిస్తున్న వేరొక శక్తిని ఆరాధిస్తున్నదా?

**ఎవరైనా బైబిలు వచనాలు వల్లిస్తున్నంత మాత్రం చేత వారు పవిత్రులని అనుకోకూడదు**

సాతానుకు, దేవుని వాక్యం, మన కంటె బాగా తెలుసు. గాలానికి ఏమి గుచ్చక పోతే చేపను పట్టడం కష్టమని సాతానుకు తెలుసు!

**"ఆత్మయందు వధించడం" గూర్చి దేవుని చిత్తాన్ని మరి అధికంగా తెలుసుకోడానికి మనం ఈ వచనం పరిశీలించి తరువాత మరిన్ని ప్రశ్నలు అడుగుదాం**

"ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" 1యోహాను 4:1

**1. బైబిల్లో, మధ్యవర్తి చేసే పని యేమిటి?**

మంచిది, పవిత్రమైనది, అయన వాటన్నిటికి యజమాని అయిన దేవునితో మనలను కలపడానికి సహాయపడుటకు దైవ నియమితుడైన మధ్యవర్తి యేసు క్రీస్తు ఒక్కడే.

ఎంతకాలం?

# ప్రేమను ఫూల్ చేసిన ఏప్రిల్ ఫూల్

**(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)**

క్లాస్ రూమ్‌లో అనుకోకుండా దీప వైపు చూశాను. అప్పటి వరకు ఆమె నన్నే చూస్తుందని తెలీదు. దీప చూపులు మార్చివేసింది. నేను తర్వాత పెద్దగా పట్టించుకోలేదు. తర్వాత రోజు మరలా అలానే చూస్తూ వుంది. అంతేకాకుండా ఈ సారి నన్ను చూసి చిరునవ్వు నవ్వింది. నాకు ఏమి చేయాలో తెలియక తల దించుకున్నాను. కాని అప్పటినుండి నా మనసులో ఏదో తెలియని భయం, తొందర, దడ ఎవరికి ఏమీ చెప్పలేదుకాని విజయ్‌కి చెపితే ఆమె నిన్ను ప్రేమిస్తుందేమోరా... అని అంటాడేమో? అమ్మో! ప్రేమా దోమా ఇవి నాకు పడవు...

క్యాంటీన్‌లో ఒంటరిగా కూర్చున్నాను. గతంలోకి ఎందుకో నా మనస్సు తిరిగి చూసింది. ఓసారి మా బంధువులొచ్చినప్పుడు భవిష్యత్తులో ఏమౌతావురా? అని అడిగితే... ఎట్టి పరిస్థితిలోనైనా డాక్టరు గాని, కలెక్టరుగాని అవుతాను అని గర్వంగా చెప్పాను. అంతేకాదు అలా చదివేవాడిని కూడ. 10వ తరగతి జిల్లా ఫస్టు రావడం, ఇంటర్ ఫస్టియర్‌లో కూడా స్టేట్ 3వ ర్యాంకు రావడం ఇవన్ని నన్ను ఎంతో ప్రోత్సహించినాయి. నా తల్లిదండ్రులు బంధువులు ఎంతగానో పొగిడేవారు, గర్వించేవారు. నా తల్లిదండ్రులకు నేనంటే ప్రాణం ఒక్కగానొక్క కొడుకుని. బుద్ధిమంతుడ్ని. ఇప్పుడు నాముందు వున్నది ఇంటర్ సెకండియర్ తర్వాత ఎంసెట్ ఎగ్జామ్స్. నేను ఎలాగైనా ర్యాంకు సాధించాలి అని అనుకుంటుండగా ఎవరో వచ్చి ప్రక్కన నిలబడినట్టుండి తిరిగి చూసాను. ఎవరోకాదు దీప. ఉలిక్కిపడ్డాను, నోట మాట రాలేదు. ఆమె చిరునవ్వు నవ్వింది. నేను నవ్వబోయాను కాని ఎందుకో భయం వేసింది. ఆమె వెంటనే తన పుస్తకంలోంచి ఓ గ్రీటింగ్ కార్డు తీసి ఇచ్చింది. తీసుకోవాలో కూడదో తెలియని పరిస్థితి. భయం భయంగానే అందుకున్నాను. ఆమె నవ్వి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిందిగాని ఆమె ఇచ్చిన గ్రీటింగ్ కార్డ్ ఇంకా దడ పుట్టించింది.ఎందుకో తెలియదు. కార్డు తెరవాలనుంది కాని తెరిస్తే ఏముంటుందో! భయం భయంగానే కార్డు తెరిచాను. ఇంకేముంది గుండె ఆగినంత పనైంది. 'ఐ లవ్ యు గోపి' అని వుంది. నేను మొదట్నుంచి భయస్తుణ్ణే. కంగారు పడిపోయాను. ఇంక కాలేజీకి వెళ్ళకుండా తిన్నగా ఇంటికి చేరుకున్నాను. భోజనం కూడా తినకుండా మంచమెక్కి ముసుకు వేసుకొని పడుకున్నాను. అమ్మ వచ్చి నన్ను లేపింది, లేవలేదు. ఎందుకో నొసట చేయి పెట్టి చూసింది. ఒళ్ళంతా కాలిపోతుంది 104 జ్వరం. వారం రోజులు కాలేజీకి వెళ్ళలేదు. స్నేహితులు వచ్చి చూసి వెళ్ళారు. తరువాత కోలుకొని కాలేజీలో అడుగుపెట్టాను. ఎదురుగా దీప నీకు జ్వరం వచ్చిందట, వారం రోజులు చాలా బాధపడ్డావంట, ఇదంతా నా వల్లే జరిగింది. ఆ జ్వరం నా కొచ్చినా బావుండు. అనవసరంగా నిన్ను ఇబ్బంది పెట్టాను. ఐ యామ్ వెరి సారి గోపి అని అంది. ఆమె అలా అంటుంటే ఎందుకో ఆమె మీద నాకు అభిమానం పుట్టుకొచ్చింది. నువ్వు కాలేజీకి రాకపోయేసరికి నాకు పిచ్చి పట్టేసింది అని దీప అంటూ గోపీ! గోపీ! నువ్వంటే నాకు చాలా ఇష్టం అని అంది. ఈ మాటలు గోప చెవులకు ఎందుకో వినేకొలది వినాలనిపించింది. దీన్నే ప్రేమంటారేమో? అని మనస్సులో అనుకొన్నాను. ఏం గోపీ! మాట్లాడవ్? అని అంది దీప. మరీ...మరీ... నువ్వంటే నాక్కూడా ఇష్టమే... అని అనేశాను. కొద్ది రోజుల్లోనే చెట్టాపట్టాలు వేసుకొని తిరగడం మొదలుపెట్టాం. పిరికితనం, భయం అంతా గాల్లో కలిసిపోయాయి. నేను లేనిదే ఆమె లేదు. ఆమె లేనిదే నేను లేను. ఒకర్ని ఒకరం చూడకుండా ఒక్క రోజు కూడా ఉండలేం అన్నంత దగ్గరయ్యాము. చదువుపట్ల శ్రద్ధ తగ్గిపోయింది. పరీక్షలు దగ్గర పడుతున్నా దీపతో పార్కుల్లో గడపకుండా, సినిమాలకు తిరగకుండా వుండలేకపోతున్నాను. పరీక్షలు వచ్చేశయి. కాని వాటి గురించి దిగులే లేదు. ఎంతగా దిగజారిపోయానంటే కనీసం పరీక్షలకు కూడా హాజరు కాలేని పరిస్థితి. ఇంట్లోమాత్రం ఏమీ ఎరుగనట్లు బుద్ధిమంతునిగా నటించడం... పరీక్షల్లో

కూడా దీపతో కలిసి సినిమాకు వెళ్ళిపోయాను. నా స్నేహితులకు నా తండ్రి ఎదురై, మావాడు పరీక్ష బాగా రాస్తున్నాడా? అని అడిగాడు. అదేంటి అంకుల్! ఏమీ తెలియనట్లు మాట్లాడుతున్నారు? వాడు కాలేజీకి వచ్చి మూడు నెలలు అయింది. పరీక్షలంటారా? అవి జరుగుతున్నాయని వాడికి గుర్తుందో లేదో! ప్రస్తుతం వాడికి తెలిసిందల్లా ఆ పిల్ల దీప, ఆమెతో తిరగడం... అని అంటూండగానే ఆయన కుప్పకూలిపోయాడు. అంకుల్! అంకుల్! అంటూ వారు ఆయన్ను పట్టుకోబోయారు. దగ్గర్లో వున్న హాస్పటల్లో చేర్పిస్తే ఈయనకు గుండెపోటు వచ్చింది. వెంటనే పెద్దాసుపత్రికి తీసుకెళ్ళండి! అన్నారు డాక్టర్. తల్లికి ఫోన్ చేసారు. ఇంటి దగ్గర తల్లితప్ప ఎవ్వరు లేరు. ఆమెకు హై బ్లడ్ ప్రెజర్ అని తెలియని నా స్నేహితులు అసలు విషయాన్ని ఆమె చెవుల్లో వేశారు. ఆమె అది వింటూనే ఇంట్లో కుప్పకూలిపోయింది. ఆమె బయల్దేరి వస్తుందను కున్నారు కాని ఎంత సేపటికీ రాలేదు. ఈ లోపు డాక్టర్లు వచ్చి వియ్ ఆర్ సారి ఆయన ప్రాణం పోయింది అని వార్త చెప్పారు.

నా స్నేహితులకు అయోమయ పరిస్థితి. అక్కడ పరిస్థితి అలావుంటే ఆ సమయంలో నేను నా ప్రియురాలితో జల్సా చేస్తూ గడిపాను. నా స్నేహితులే ధైర్యంచేసి వాళ్ళ తల్లిదండ్రులను ఫోన్ ద్వారా పిలిపించి వారి సహాయంతో తండ్రిని అంబులెన్స్‌లో ఇంటికి చేర్చారు. అక్కడ ఎంత తలుపు కొట్టినా తెరువకపోయేసరికి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్తే... అక్కడ ఫోన్ పట్టుకుని నా తల్లి కన్నుమూసి వుంది. వచ్చిన వారంతా గొల్లుమన్నారు. భార్యభర్తలను ప్రక్కప్రక్కన పడుకోబెట్టారు. నేను వస్తానేమో అని ఎంతో ఆశతో ఎదురుచూసారు ఇరుగుపొరుగువారు. నాకోసం ఎంత గాలించినా నేను ఎక్కడ ఉన్నానో ఆచూకీ తెలియ రాలేదు.

సినిమా చూసి హ్యాపీ హ్యాపీగా చెట్టాపట్టాలు వేసుకొని బయటకు వచ్చాము. ఈలోపు ఏం బుద్ధి పుట్టిందో ఏమో నాగార్జున సాగర్ వెళ్దామా? అని అంది దీప. అడగటమే ఆలస్యం బైక్ మీద నాగార్జునసాగర్ వెళ్ళి పాప సాగరంలో మునిగి తేలియాడాము. మరుసటి రోజు దీపను హాస్టల్లో దింపుతుండగా ఆమె ఓ గ్రీటింగ్ కార్డు ఇచ్చింది. దాన్ని వెంటనే తెరవాలనిపించింది కాని.. నో!నో! ఇంటికెళ్ళి స్నానంచేసి ఫ్రెష్‌గా చదువుదాం అని ఇంటికి వెళ్ళాను. అప్పటిదాకా ఆ రెండు శవాలను కాపుకాచిన జనం నా రాకతో ఒకరి తరువాత ఒకరు బయటకు వెళ్ళిపోయారు. తల్లిదండ్రులపై మమకారం కట్టు తెంచుకొని వచ్చింది. బోరున ఏడ్చాను. దొర్లిదొర్లి ఏడ్చాను. ఏమైందో తెలియదు ఓదార్చేవారు ఒక్కరు లేరు, భుజంతట్టే నాథుడు లేడు. నా ఏడ్పు చూడలేక ఆప్తులు వచ్చి సమాధి కార్యక్రమాలు చేశారు. నేను ఇంటిలో ఒంటరిగా దిగులుతో కూర్చున్నాను. దీప గుర్తొచ్చింది. వెంటనే తాను ఇచ్చిన గ్రీటింగ్ తీసాను. డియర్ గోపి, యు ఆర్ ఎ ఫూల్, ఏప్రిల్ ఫూల్. ప్రతి సంవత్సరం ప్రేమ పేరట ఎవరో ఒకర్ని ఫూల్ చేయడం నాకు అలవాటు. ఈ సంవత్సరం నువ్వు నాకు దొరికావ్, ఫూల్ అయ్యావ్! బై ద వే నిన్న నాకు నీకంటె అందగాడు దొరికాడు.ఇక నీకు సెలవ్. ఏప్రిల్ ఫూల్, గుడ్ బై. అని వ్రాసింది. ఈ ద్రోహాన్ని సహించలేకపోయాను. ఒక అమ్మాయి ఆడిన నాటకానికి నేను ఫూల్ కావడమే కాకుండా నా తల్లిదండ్రులను పొట్టన పెట్టుకున్నాను. జీవితాన్ని నాశనం చేసుకున్నాను.

మీరు కూడా నావలె నాశనము కాకూడదనే ఆశతో...

**ఓ అభాగి**

ప్రియ స్నేహితుడా! ఈ రోజు ప్రేమ అనే ముసుగులో చదువును, బంగారు భవిష్యత్తును చివరికి తల్లిదండ్రుల ప్రేమను కూడా దూరం చేసుకొనే రోజుల్లో జీవిస్తున్నాము. ఒకవేళ ఈరోజు నువ్వు తిరుగుతున్న తిరుగుళ్ళు, వేస్తున్న వేషాలు నీ తల్లిదండ్రులకు తెలిసి మనస్తాపానికి గురై మంచానపడి ప్రాణాలు పోతే భరించగలవా?

కనుకనే... **"మనము పోకిరి చేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు త్రాగుబోతుల విందులకై గతించిన కాలమే చాలును". (1పేతురు4:3)** ఆ పాతరోత జీవితం చాలు. నేటినుండి కళ్ళు తెరిచి నీ బ్రతుకును దిద్దుకో! యేసయ్యను హత్తుకో!! బంగారు భవిష్యత్తును సొంతం చేసుకో!!!

# భాషలు - ఒక విశ్లేషణ

కొరింథీ సంఘమునందు క్రమము తప్పిపోయింది. అరుపులెక్కువయ్యాయి. ఆడోళ్ళ అజమాయిషీ ఎక్కువైంది. అదేమంటే ఆత్మ, అంటే 'అది మీకు తెలియదంటున్నారు. దానికి పునాది వేసినవాడు అపొస్తలుడైన పౌలు. పౌలు ఉంచినట్లుగా, పౌలు యిష్టపడేట్లుగా సంఘము లేదు. ఆత్మ వరము లేదా భాషలు మాట్లాడుటకు చాలా ప్రాధాన్యత యివ్వబడింది. వేరే పత్రికలలో ఈ గొడవ గలిబిలి లేదు కదా? మరి ఈ ఒక్క పత్రికలోనే ఈ సవరణలన్నీ ఇవ్వబడినవి. యివన్నీ యివ్వబడినను యింకా కొందరు మేము చేసేది రైటని సమర్థించుకొనుచూ ముందుకు సాగుచున్నారు. పౌలు అన్నాడు 'యెవడైనను తెలియని వాడైతే తెలియని వానిగానే యుండ నిమ్ము' అంటే యిక చెప్పినా వినడు, వివేచించడు అని అర్థము. అలాంటే మాటే ప్రకటన 22:11లో కూడా ఉంది.

1. మరియు ఈ కొరింథి 14లో ఈ భాషలైన మరొక వరమైన, ఒక కీర్తనయైనా, బోధయైనా వీటన్నిటి యొక్క ముఖ్య, మూల ఉద్దేశమేమనగా సంఘ క్షేమాభివృద్ధి, దానికి భిన్నమైనవన్నిటికి పెద్ద పీట వేయుట లేదు. 14:3లో 'క్షేమాభివృద్ధి, హెచ్చరిక, ఆదరణ కలుగునట్లు' సంఘనికి యివి కావాలి.

మీరు ఆత్మసంబంధమైన వరముల విషయము ఆసక్తి గలవారు కనుక 'సంఘమునకు క్షేమాభివృద్ధి' కలుగు నిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి. అలాగు 14:4,12,17,26 వచనములలో ఇన్నిసార్లు సంఘ సంక్షేమము 'ఎడిఫికేషన్ ముఖ్యమైనది' అని ఆ అధ్యాయములో పౌలు బోధించారు. అంతేగాని వ్యక్తి స్వాతంత్ర్యము, వ్యక్తి ఘనత, వ్యక్తి ఫోకస్ అవడం యిక్కడ కూడని పని.

2. పౌలు భాషలను గురించి మాట్లాడుతున్నాడు, కాని ఆటంకపరచలేదు, ఆటంకపరచవద్దన్నాడు. దాని ప్రయోజనము పరిమితి ఎంతో చక్కగా తెలియజేశారు గాని మన నాయకులు తెలిసికొనుటకు యిష్టపడరు, తెలిసినా ఒప్పుకొని క్రమపరచుటకు అంగీకరించరు. భాషలు కాని, కాని, కాని అని ఏడుసార్లు చెప్పారు. జాగ్రత్తగా వాక్యము గమనించండి. ఆత్మ వలన మర్మములను పలుకుచున్నాడు గానీ మనుష్యుడెవ్వడు ప్రక్కనున్న వారు గ్రహించరు కనుక ఇక్కడ ప్రయోజనం తక్కువ.

ఎ) ఆ, ఆత్మతో మాట్లాడుతున్నాడు గదా? ఏం తనంతట తాను మాట్లాడుచున్నాడా? అనంటాడో పెద్ద మనిషి. నిజమే అక్కడే గలిబిలి అవుతుంది. ఆ గలిబిలి కాకుండా చేయడం నీ చేతుల్లోనే వుంది. 14:32ల ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనములో వున్నవి. లేదు అంటే అది అబద్ధం, నటన, వేషధారణ. కనుక వికృతంగా ఎగరబాకు, తిరగబడకు, చీర సరిచేసుకో, కాటుక కన్ను ననుసరించాలి గాని కన్నంతా కాటుక కారాదు. రైలు పట్టాల మీదుంటే బాగుంటుంది.

బి) దేవునితో మాట్లాడుతున్నాడు. దాన్ని గౌరవించొద్దా? దానికి అడ్డం చెబుదామా! అంటారు. ప్రతి ప్రార్థన దేవునితో మాట్లాడటమే. అది నీకు, నీ దేవునికి మధ్య వున్నంత వరకు మంచిదే. కానీ సంఘమునకు క్షేమాభివృద్ధి కలగనప్పుడు అది వ్యర్థమే. క్రాపు పెరిగింది, కత్తిరించాలి లేకుంటే కండ్లను క్రాపు మరుగుచేస్తుంది, గుడ్డితనాన్ని తెస్తుంది, చెవిటితనాన్ని కూడా తెస్తుంది. కనుక ప్రవచించువాడే శ్రేష్ఠుడు.

సి) తనకే మేలు చేసుకోలేని వాడు పరులకేం చేస్తాడు? అది ఈ స్థితిలో యిక్కడ రావలసిన ప్రశ్న కాదు. నూనె ఇయ్యలేనివాడు ప్రాణమేమి ఇస్తాడు, ప్రాణమివ్వలేనివాడు పరలోకమేమి పోతాడు మత్తయి25:9. ఇవన్నీ ఇక్కడ రావు, ఇక్కడ లాభం తన ఖాతాలోకి వెళ్తుంది కాని అందరి ఖాతాలు కాదు, అది కూడదనే యిక్కడి భావము. యింకా అడ్డం మాట్లాడదలచుకుంటే నువ్వు గెలిచావని ఒప్పుకున్నా, వాదనైతేనే తప్పుకుంటా, గ్రహింపును నేనాహ్వానిస్తా.

3) పౌలు అన్నాడు మీరందరు భాషలతో మాట్లాడవలెనని అన్నాడు (5) కానీ, ప్రవచించవలెనని మరెక్కువగా కోరుచున్నాను. ఎందుకని, సంఘానకి దాని వలన ప్రయోజనం తక్కువ మాత్రమే గాక, మరొక సంక్షోభానికి తెర తీస్తుంది కనుక. భాషలు చెడ్డవి, వద్దని చెప్పలేదు గాని మరొక శ్రేష్ఠమైన దానిని ముందుంచుచున్నాడు. గాడిద ప్రయాణానికి మంచిదే అయినా గుర్రము యింకా మంచిదని చూపిస్తున్నాడు. అయితే గాడిదనెందుకు సృష్టించినట్లు అనకూడదు. అది వివేచన కాదు, దాని ప్రయోజనం దానికుంటుంది.

4) భాషలతో (ఇవన్నీ సంఘముగా కూడినప్పుడు సంగతు

లని ఒకరు గ్రహించాలి) మాట్లాడువాడు అర్ధం చెప్పాలి. ఒక్క మాటన్నా దానికి అర్ధముంటుంది. వెంటనే దాని అర్థం సంఘానికంతటికి తెలియాలి. అలాగు తెలియనిచో నీకు విలువైన మాట వేరే వాడికి పిచ్చి కూతలనిపిస్తుంది. గానీ నీవనుకున్నట్లు యేదో మనకు తెలియనిది మాట్లాడింది సహోదరి చాలా గొప్పది, ఆత్మతో నింపబడిందనుకొనరు. వాక్యానుసారం కానిదిగా లెక్కవేసుకుందురు. కనుక మాటాలాడిన ప్రతి మాటకు అర్ధం చెప్పగలిగినప్పుడే భాష మాట్లాడాలి. దొరగారొకటి చెబుతుంటే తర్జుమాదారు మాటకు మాట మన భాషలో ఎలా అందిస్తారో అట్లే అప్పుడే మనసు ఫలవంతంగా ఉంటుంది.

6లో పౌలు మన ఆలోచనను అడిగాడు "ఆలోచించుడి" మనుష్యులను మాత్రమే అడుగగలడు. మననములో నుండి మనిషి వచ్చాడు. మనుష్యుడు ఆలోచిస్తాడు గనుక ఆలోచిం చుడి అన్నాడు. నేను కొరింథీ వచ్చాను. అక్కడ అనేకులు విశ్వసించి బాప్తిస్మము పొందిరి. రాత్రి దర్శనమందు ప్రభువు నీవు భయపడక (భాషలు అని లేదు) మాటలాడుము మౌనముగా వుండకుము... అతడు వారి మధ్య దేవుని వాక్యమును బోధించుచు ఒక సంవత్సరము మీద ఆరునెలలు అక్కడ నివశించెను. అపొ. 18:8,11. ఈ ఒకటిన్నర సంవత్సరము జ్ఞానోపదేశము, బోధ, ప్రవచనమును చెప్పాను. మీరు అర్ధం చేసుకున్నారు. నేను భాషల వరము ఎరిగిన వాడనైనను, మీ అందరికంటే ఎక్కువగా భాషలు మాటలాడు చున్నను, దాని ప్రయోజనము నెరిగి దాని సమయములో, దాని స్థలములోనే దానిని వాడాను, మీలాగ కాదు అన్నట్లు చెప్పారు. మరియు సంఘములో! గమనించాలి సంఘములో పదివేల మాటల కంటే ఇతరులకు బోధ కలుగునట్లు ఐదు తెలిసే మాటలే పలుకుట మేలన్నారు, సమానం అనలేదు. ఆత్మ నింపుదల క్రింద అమాయకత్వం గాదు, ఆత్మీయ గ్రహింపు. అలాగ నేను వచ్చి భాషలు మాట్లాడితే మీకేమి లాభం, నాకేం ప్రయోజనమో ఆలోచించండి.

5) ఇంకో సంగతేమంటే మా దొరగారు యెన్నిసార్లు అమెరికా పోయి వచ్చినా, ఎన్ని దయ్యాలను వెళ్ళగొట్టి అన్నిసార్లు నశాందరీకబరీ, నశాందరీకబరీ అనే అనేవారు. తెలియని వారు. తెలియని వారందరూ ఆయన డ్రైవరు చంద్రాని తలస్తున్నాడనుకొనేవారు. ఒక భాషలో ఒక మాటేనా వుండేది, యిదేమైనా రామకోటా, పౌలు అలాగ ఒకటే మరలా మరలా క్రమం లేకుండా స్త్రీలు గొడవగా మాట్లాడటం సంఘంలో గలిబిలి విన్నారు. పిల్లనగ్రోవి, వీణె వీటిపైన పౌలు ఎంత చక్కగా వినిపిస్తాయి ఊదేదైనా సరే, మీటేదైనా సరే అలాగే పూర్వకాలము సమాజాన్ని నడిపించేందుకు బూరలు వాడేవారు. ఒక స్వరం యుద్ధానికి, మరొకటి సమాజ కూటానికి, అవి స్పష్టతనివ్వనిచో యెవడు దేనికి సిద్ధపడ తాడు? అరెరె యిదేమిటి, లోకములో వేల భాషలున్నా ఒకటి రెండు శబ్దాలతోనే వుండదు గదా? అంటే! యిది ప్రారంభం అంటారు మరి కొనసాగింపెప్పుడు?! పదేళ్ళు నుండి అదే ప్రారంభమా? నీవు స్తోత్రము చేశావు యెదుట వారు గ్రహించలేదు, ఆమేన్ అని యెలాగ చెబుతాడు?

6) విశ్వాసికి భాషలు కాదు ప్రవచనమే. అన్యజనులకు భాషలు సాదృశ్యమై వున్నాయి. అన్యభాషలతో దేవుడు పెంతుకోస్తునాడు మాట్లాడాడు. 'వీరు మన భాషతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి'. అన్యుల భాషలు మాట్లాడారు గనుక దైవకార్యం జరిగింది. మనవలె రక్షణ పొందిన వీరు బాప్తిస్మము పొందకుండా యెవడైనను ఆటంకము కలుగజేయగలడా? అపొ. 10:44-46లో చూడగలము. ఇవి అన్యులకు సాదృశ్యముగ నున్నవి. అన్యుడు క్రైస్తవుడు లేక విశ్వాసియైనట్లు

7) 14:13లో నా ఆత్మ ప్రార్ధన చేయును గానీ నా మనస్సు ఫలవంతముగ నుండదు. ఇది మరొక డ్రాబ్యాక్ మనస్సు గ్రహించకపోయిన యెడల జ్ఞాపకమునందుండదు, రీజన్ చెప్పలేము. కనుక గాని వాడవలసి వచ్చింది. ఇది యెలాగంటే ఆహారం చక్కగా శుభ్రపరచబడి పచనము చేయబడి నోటితో నమలబడి కడుపులోనికి చేరి బలాన్ని శక్తిని యిస్తుంది. అయితే దీనంతటితో పనిలేకుండా డెక్స్ట్రోస్ లేక సెలైను నేరుగా నరానికి ఎక్కించబడుతుంది. దాని రుచేమిటో మనము గ్రహించలేము. కాని వాడబడినది కనుక ఆరోగ్యవంతుడు. సెలైను కట్టించుకొనేదానికన్నా భోజనం చేయుట మేలన్నారు. యిక రోగికి సెలైను తప్పనిది గదా!

8) ఇదిలా వుండగా ఒకడు క్రొత్తగా ప్రార్ధనకు వచ్చాడు. అతనికి ఈ ఆత్మ యేమిటో, ఫలాలేమిటో, వరాలేమిటో యెరుగడు. ఈ గందరగోళమునకు వెర్రిమాటలని అనుకుం టాడు గానీ యిదేదో దైవ సంబంధమని గ్రహించలేదు. భాషల ద్వారా తన పాపస్థితిని గ్రహించడు. అదే వాక్యము మాట్లాడుచుండగా వేలమంది తాము పాపులమని గ్రహించి

ప్రభువును ఒప్పుకొనినట్లు సాక్ష్యములు వినుచున్నాము. అలాంటివి భాషల వలన జరుగదు. భాషలను అడ్డగించండని లేదు గాని దాని స్థానములో దాన్నుంచండి, అది సొంపుగా, యింపుగా వుంటుంది. మాంసం కూరని చెప్పి ఒట్టి కరేపాకే వడ్డించితే తినలేము. మాంసం కూరలో అక్కడక్కడ కరివేపాకు తగలవచ్చు తప్పులేదు.

9) అవసరమైన యెడల గమనించాలి, అవసరమైన యెడల ఇద్దరు లేక ముగ్గురికి మించకుండా వంతుల చొప్పున అంటే క్రమంలో లేక ఆర్డర్‌లో అంతేగాని అందరు ఒక్కసారే కోళ్ళఫారంలో కోళ్ళలాగ కాకుండా మాట్లాడ వచ్చును. దానికి కూడా తర్జుమా లేక అర్థము చెప్పే వారుం టేనే 14:27 తనతోను, దేవునితోను మాట్లాడవచ్చునని వున్నది గదా? మాట్లాడండి అనకూడదు.

10) నీ మనసులో దేవునితో మాట్లాడుతుంది ఆయన గ్రహించగలడు, సంఘమంతా నీవేదో మాట్లాడుతున్నావని అర్థం చేసుకోవాల్సిన పనిలేదు. పరిశుద్ధుల సంఘము లన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్త, గొడవకు, తగాదాలకు కాదు. భాషలను వాక్యానుసారంగా ప్రోత్సహించని సంఘాల్లో 'అల్లరి' జరుగుతుంది. అది కొరింథీ సంఘము, **<u>దేవుడు అల్లరికి కర్త కాదు</u>** అని 14:33లో వుంది. యింకా నీ సంఘంలో అల్లరియే రాజ్యమేలుచున్నదా? సరిచేసుకో. నిర్మలత్వము, క్రమము, మర్యాద యివన్నీ రాజ్యమేలవలసియున్నది. అల్లరి కాదు, అల్లరిని ఆత్మ అనే తెలియనితనాన్ని, అజ్ఞానాన్ని విడిచిపెట్టాలి.

11) 'యెహోవా యీలాగు సెలవిచ్చుచున్నాడని' పాత నిబంధనలో యెందరు స్త్రీలు పలికారు. ఒక్కరైనా వున్నారా? క్రీస్తు శిష్యులలో యెందరు స్త్రీలున్నారు, వున్నా వారి స్థానము యెలాంటిది. స్త్రీ సంఘములో మాట్లాడుట అవమానము. 14:35. కనుక మౌనమే స్త్రీకి ఆభరణము, భక్తి, తెలియనివి తెలిసికొనుటకు, బైబిలున్నది, దేవుడున్నాడు, పరిశుద్ధాత్ము డున్నాడు. భక్తిపరుడు జ్ఞానము కల భర్త కూడా తెలియపరచ వచ్చును. ఇదే సంఘమునందు స్త్రీ పాత్ర. యింతకు మించుట అంతే గాని భక్తి కాదు. ఈ స్త్రీలే మరెక్కువగా డ్రమ్ము శబ్దముచే నడిపించబడి ఉద్రేకపూరితులై భాష అని చెప్పిందే చెప్పుచూ యేదో ట్రాన్స్‌లోనికి వెళ్ళుట, డ్రమ్ము ఆగిపోగానే సర్దుకుని కూర్చుండుట ఆత్మ కాదు ఈ పరిస్థితే పౌలు 14వ అధ్యాయం వ్రాయడానికి కారణమైనది. సరియైన గ్రహింపులోనికి వెళ్ళి ప్రభువు పాదముల చెంత కూర్చుండి ఆయన బోధ విందాం. లూకా 10:39.

12) నేను రాయవెల్లూరునందు లెప్రసీ చదివే దినాలలో మా ప్రొఫెసర్ డా॥ కె. రామానుజంగారు ఫనోబార్బిటాన్ అనే ఒక మాత్ర గురించి చెప్పారు. అది లెప్రసీలో టైపు-2 రీయాక్షన్ మీద చాలా బాగా పనిచేస్తుంది. కమ్మని నిద్రపట్టేట్లు చేస్తుంది. అది దాని ప్రాపర్టీస్‌లోని విశిష్టమైనది. రియాక్షన్ని త్వరగా తగ్గించి ప్రాణాపాయం నుండి కాపాడు తుంది. కాని యిప్పుడు అందుబాటులో లేదన్నారు. ఎందుకని అంటే దాన్ని ఇండియాలో బ్యాన్ చేశారు. జర్మనీ దేశములో మొదటిసారి గర్భవతులైన స్త్రీలు ఈ కొత్త అనుభవముతో సతమతమై నిద్రపట్టక యెటు వదిగి పండుకోవాలో తెలియక ఇబ్బంది పడుతుంటే వారు యిలాంటి పరిస్థితి డాక్టరుకు చెప్పినప్పుడు 'ఫెనోబార్బిటాన్' మంచి మాత్ర వాడండి అని యిచ్చేవారు. యిలాగా ఆ దేశంలో చాలా సంవత్సరాలు వాడారు. తరువాత అక్కడక్కడా పిల్లలు బాగా ఆరోగ్యంగా వున్న వారు పుట్టారు కాని, ఏదో ఒక చెయ్యో, చెవో, కాలో కొద్దిగా లేకుండా పుట్టేవారు. దీని విషయం ఆ దేశ ప్రభుత్వం విచారించినప్పుడు యిలాంటి బిడ్డలు పుట్టిన వారందరి తల్లులు నిద్రకు ఫెనోబార్బి టాన్ వాడారని తెలిసింది. అప్పుడు దానిలో వున్న లోపం అర్థమయ్యింది. అది మంచి మందే, వాడదగినది. అయినా దానికి కొన్ని పరిధులు వున్నాయి. దాన్ని, దాని పరిధిలో వాడి మేలు పొందాలి. గర్భవతులకివ్వరాదు అని రూలు తెచ్చారు. కొందరైతే అసలు నిషేధించారు. ఇలాంటిదే భాషలనే దేవుడనుగ్రహించు అద్భుత వరము. ఇదే పరిశుద్ధాత్మ పొంది నట్లు గుర్తని యెక్కడ లేకున్నా అలాగు ఆపాదించే సంఘాలు చాలా వున్నాయి. అది వరములలో ఒకటే. అందులో చివరిది అంతేగాని అదే అంతా కాదు. జక్కయ్య చెట్టెక్కితేనే రక్షణని, సమరయ స్త్రీ బావి దగ్గరే జీవజలం అని, దొంగ సిలువ మీదే పరలోకం అంటే యెవరేమి చేయగలరు? దేవుడు వారికి కృపనిచ్చును గాక. వారి సంఘములలో భాషలు మాట్లాడని సోదర సోదరీమణులు ఆదరించబడుదురు గాక. ఆమేన్.

దేవుని ఆత్మ నాకును కలిగియున్నదని తలంచు చున్నాను 1కొరింథీ.7:40. యెవడైనను తెలియని వాడైతే తెలియని వాడుగానే వుండనిమ్ము 1కొరింథీ.14:38. యెవడైనను తాను క్రీస్తు వాడనని నమ్ముకొనిన యెడల అలాగే మేమును క్రీస్తు వారమని తన మనస్సులో తాను తిరిగి ఆలోచించుకొనవలెను 2కొరింథీ.10:7.

సాక్ష్యము

# బ్రదర్ మందుల జేకబ్

గుంటూరు జిల్లా క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామములో మా తండ్రి జ్ఞానసుందరం తల్లి లక్ష్మి నివసించారు. వారికి మేము నలుగురు సంతానము. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు. నేను నాల్గవ వాడిని. మేము గంగదేవతను, వెంకటేశ్వరస్వామిని పూజించేవారము. ఊటుకూరు ప్రక్కన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉరవకళ్ళ దగ్గర గంగమ్మ కొండ దగ్గర జరిగే జాతరలో మా తండ్రి ప్రముఖ పాత్ర వహించే వాడు. మా అమ్మమ్మగారి ఊర్లోనే ఎలిమెంటరీ చదివాను. తర్వాత మా కుటుంబము హైదరాబాదుకు తరలి వచ్చాము. అక్కడ నేను ఇంటర్ వరకు చదివాను.

మా తండ్రిగారు జూబ్లిహిల్స్‌లోను, బొల్లారంలోను సెక్యూరిటీగార్డుగా పనిచేశారు. కుటుంబ పోషణకై రాత్రుల్లో కూడా పనిచేసి ఎక్కువ డబ్బు సంపాదించేవాడు. తోటి పని వారిలో కొందరు అసూయ పడేవారు.ఒకరోజు సాయంత్రం కొందరు కిరాయి గూండాలు మా ఇంటికి వచ్చి మా తండ్రిని ఇంట్లో నుండి బయటకు ఈడ్చి దారుణంగా మా కండ్ల ముందే కొట్టారు. నేను ఒక ఇనుపరాడ్ తీసికొని వారి మీదకు వెళ్తుంటే మా ఇంట్లో వారు ఇరుగు పొరుగు వారు నన్ను ఇంట్లో పెట్టి తాళం వేశారు. సంఘటన చూచిన వాళ్ళెవరు న్యాయం చెయ్యలేదు. నాలో ప్రతీకార జ్వాల రగులుతూ వచ్చింది. నా తండ్రిని కొట్టిన వారినే కాక వారి కుటుంబమును నాశనం చెయ్యలని దివారాత్రులు ఆలోచించ సాగాను.కడప వెళ్ళి నాటు బాంబులు తెచ్చి వారిని చంపాలనుకొన్నాను. కాని బాంబులు ఒక్కోసారి మనకే హాని కలిగిస్తాయని తెలుసుకొని ఆ ప్రయత్నం విరమించాను. అక్కడే రాజు అనే రౌడీ షీటరు కత్తి వాడుక చెయ్యటం నేర్చుకో అని సలహా ఇచ్చాడు.

తర్వాత సికింద్రాబాదు పద్మారావునగర్‌లో ఒక అపార్టమెంట్ సెక్యురిటిగా మా తండ్రి పనిచేయసాగాడు. మేము అక్కడే నివశించేవారము మా ఇంటి ఎదురుగా రౌడీషీటరు ఉండేవాడు. అతని దగ్గర నేను సలహాలు తీసుకొనేవాడిని. సికింద్రాబాదులో ఉండే రౌడీలతో సహవాసం చేయసాగాను. మూడునెలల వరకు వాళ్ళు నన్ను నమ్మలేదు. నమ్మకం ఏర్పడిన తర్వాత వాళ్ళు నన్ను తమ గ్యాంగ్‌లో చేర్చుకొన్నారు. కత్తి వాడటం మొదట నేర్పించారు. రెజిమెంటల్ బజారులో గాంగ్ లీడరు మామూళ్ళడిగించే వాడు. పదిమందిలో ఎలా తప్పించుకోవాలో నేర్పించాడు. అలా మూడు సంవత్సరాలు గడిచాయి. నేను రౌడీ షీటరునయ్యాను.

త్రాగుడు, జూదం, వ్యభిచారం బాగా అలవడ్డాయి. నాకు ఆరోగ్యం క్షీణించనారంభించింది. కడుపులో తీవ్రమైన నొప్పి బయలుదేరింది. ఆ నొప్పికి తట్టుకోలేక ఇంకా త్రాగేవాడిని. అరవైఅయిదు కేజీలు బరువు ఉండేవాడిని ఇర్వైఅయిదు కేజీలకు వచ్చాను. డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళారు. నా గుండెలో చిల్లులు పడినవని చెప్పారు. అప్పుడప్పుడు ఫిట్సు వచ్చేవి. అప్పుడు పడిపోయేవాడిని.

జూబ్లిహిల్సులోని తెలిసిన వారు రెకమెండ్ చేసినందున అపోల్లో హాస్పటల్‌లో పరీక్షించారు. ప్రేగులు ఒక ప్రక్క కొరుక్కుపోయినవని కడుపులో రక్తం గడ్డలు ఏర్పడినవని చెప్పారు. దాని మీద పచ్చకామెర్లు వచ్చినవి. నేను చనిపోతానని తేల్చి వేశారు. లక్షలు ఖర్చు చేసినా నేను బాగవనని చెప్పారు.

ఇక నేను దేవాలయాలన్నీ దర్శిస్తూ తిరిగాను. కాని డాక్టరు అలా డబ్బు ఖర్చు చేయకుండా అతను చనిపోతాడు కదా అప్పుడు అవసరమైన ఖర్చులకు దాచమన్నారు. నేను తిరుపతికి ఏడుసార్లు వెళ్ళి నీరసించిపోయాను.

మా యింటి ప్రక్కనున్న హిందువులు నన్ను యేసుప్రభువును నమ్ముకో అన్నారు. పెద్ద దేవుళ్ళు నాకు ఏమి సాయం చెయ్యలేదు, ఈ చిన్న దేవుడు ఏమి చేస్తాడు అన్నాను.

మా ఊరివాడైన నాగేశ్వరరావు అనే ఆయన యల్.బి.నగర్‌లో ఉంటున్నాడు. ఆయన యేసుప్రభువును తెలుసుకున్నాడు. ఒకరోజు బైబిలు తీసుకొని వచ్చి నాకిచ్చి చదవమన్నాడు. నేను యేసుప్రభువు ద్వారా రక్షించబడ్డాను. నువ్వు కూడా యేసుప్రభువు ద్వారా స్వస్థత పొందుతావు ఆయనను విశ్వసించు అన్నాడు. నన్ను మందిరానికి రమ్మని బలవంతం చేసేవాడు. నాకు నిత్యము యేసును గురించి చెప్తుండేవాడు. ఆ బోధలన్నీ విన్న మా అమ్మ యేసును నమ్ముకుంది.

సికింద్రాబాద్‌లో ఒక చర్చికి వెళుతూవుండేది. రోజూ ఇంట్లో ప్రార్థన చేసుకొనేది. నాకు అన్నం పెట్టడానికి నా వద్దకు

వస్తే నువ్వు ప్రార్థన చేసుకున్న చేతులతో నాకు అన్నం పెట్టవద్దు అన్నాను. ప్రార్థన చేస్తే ఒప్పుకునేవాడిని కాదు. అందువలన ఆమె బాత్రూంలోకి వెళ్ళి ప్రార్థన చేసుకొనేది. ఒకరోజు నేను బాత్రూంలోకి వెళ్తుంటే మా అమ్మ అక్కడ నా కొరకు ఏడుస్తూ ప్రార్థిస్తుంది. నాకు కోపం వచ్చి బాత్‌రూం తలుపును కాలితో గట్టిగా తన్నాను. ఆ తలుపు తగిలి మా అమ్మ తలకు గాయం అయ్యి నెత్తురు వచ్చింది. వెంటనే నా కాళ్ళు చేతులు చచ్చుపడి పోయాయి. నన్ను ఎత్తుకొని వెళ్ళి ఇంట్లో పండేశారు.

ఇంతలో సికింద్రాబాద్ నుండి ఫిలింనగర్‌కు మా కాపురం మారింది. అక్కడ నెలరోజులు బెడ్ మీద ఉన్నాను. ఒకరోజు గంజి పిసికి నా నోట్లో పోస్తుంటే ఫిట్సు వచ్చాయి. నానోట్లో నుండి నెత్తురు వస్తుంటే మా అమ్మ పెద్దగా అరవటం మొదలుపెట్టింది.

మా యింటి ఎదురుగా కొందరు క్రైస్తవ యవనస్తులు నివశించే పూరిపాక వుంది. ఆ యవనస్తులు మా తండ్రితో కలసి నన్ను మందిరములోనికి తీసికొని వెళ్ళారు. నన్ను మా నాన్న చర్చిలోనికి మోసికొని వెళ్ళి పండేస్తుండగా మా నాన్న కాలుకు స్వస్థత కలిగింది. అంతకుముందు ఆయన కాలు జబ్బుతో బాధపడేవాడు. ఒక్కసారి ఆలయంలో అడుగు పెడితేనే కాలుకు స్వస్థత కలిగింది. కనుక దేవుడు ఈఆలయంలో ఉన్నాడని నమ్మాడు. నన్ను ఆ మందిరములోనే ఉంచాడు. పాస్టరుగారు నా కొరకు ప్రార్థన చేసి కొబ్బరినూనె పూసి కొన్న బొట్లు నా నోటిలో వేసి ప్రార్థించాడు. అప్పుడు ఫిట్సు ఆగిపోయాయి. అక్కడి విశ్వాసులు నా కొరకు ఉపవాస ప్రార్థనలు చేయసాగారు. నువ్వు చేసిన పాపాలు దేవుని దగ్గర ఒప్పుకో అని చెప్పారు.

నేను చేసిన పాపాలు జ్ఞాపకం వచ్చినప్పుడు నాకు బహు దుఃఖము కలిగింది. ఏడుస్తూనే ఉన్నాను. అర్థరాత్రివేళ శిలువలో వ్రేలాడుతున్న యేసు కనిపించాడు. ఆయన శరీరం నుండి రక్తం కారుతుంది. కొన్ని రక్తపు చుక్కలు నా మీద పడుతుండగా నేను చూశాను. నేను మనుష్యులను పొడిచినప్పుడు కొంత రక్తము చింది నా మీద పడేది. ఇప్పుడు యేసుప్రభువు రక్తం నా మీద పడుతుంటే నేను భయపడి, యేసును నేను పొడవలేదు. యేసును నేను పొడవలేదు అని అరవటం మొదలుపెట్టాను. నేను పొడవలేదు అని అరుస్తూనే ఉన్నాను.

అప్పుడు మందిరములోని పాస్టరు నా వద్దకు వచ్చి ఏమయ్యింది బాబు అని అడిగాడు. అయ్యా, యేసును నేను పొడవలేదయ్యా, ఆయన రక్తం నా మీద పడిందయ్యా అన్నాను. నీవు ఎలా లేచి నిలుచున్నావు. నిన్నెవరు నిలువ బెట్టారు? అని అడిగాడు. యేసుప్రభువు తన రక్తంతో నిన్ను కడిగాడు, నిన్ను రక్షించాడు అని చెప్పి, మరునాడు ఆదివారం అదే మందిరంలో నా సాక్ష్యం చెప్పించాడు. అప్పటి నుండి నేను మందిరంలోనే ఉంటూ మందిరం ఊడుస్తూ ఉన్నాను. తరువాత హాస్పిటల్‌కి తీసికొని వెళ్ళారు. నన్ను పరీక్షలు చేసి నా గుండె నార్మల్‌గా ఉంది, పేగులు శుభ్రంగా ఉన్నాయి, కామెర్లు కూడా బాగయ్యా యని చెప్పారు. రెండు వారాలు మందిరంలో ఉన్నాను. మా తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా యేసును విశ్వసించారు.

ఒకరోజు మందిరంలో నిద్రిస్తుంటే పాస్టరుగారు నన్ను పేరు పెట్టి పిలిచారు. అంటే బాబు, బాబు అని పిలిచారు. నేను లేచి చూస్తే ఎవరూ లేరు. మళ్ళీ నిద్రపోయాను. అలానే రెండవసారి, మూడవసారి జరిగింది. నేను భయపడి, దయ్యమేమో అనుకున్నాను. దుప్పటి బిర్రుగా కప్పుకొని పండుకున్నాను.

ఉదయాన్నే పాస్టరుగారు వచ్చినప్పుడు రాత్రి జరిగిన సంగతి చెప్పాను. అప్పుడు ఆయన బాలుడైన సమూయేలు కథ చెప్పి ప్రభువు నిన్ను తన సేవకై పిలుస్తున్నాడు అని చెప్పాడు. నాలుగైదు నెలలు అక్కడే ఉండి పాస్టరుగారితో కలసి సాక్ష్యము చెప్పసాగాను.

2000 జనవరి 1వ తేదీన ఉదయం పది గంటలకు నేను నా జీవితాన్ని ప్రభువు సేవకు సమర్పించుకున్నాను. మార్చి 5న విజిటింగ్ పరిచర్యకు పటేల్‌నగర్ వెళ్ళటానికి సికింద్రాబాద్ స్టేషన్‌కి వచ్చాను. నా చేతిలో డ్రమ్ము వుంది. బస్సు ముందు వైపు పాస్టరుగారు ఎక్కగా వెనుకవైపు నేను ఎక్కుతుంటే వెనుక నుండి రౌడీలు వచ్చి నా నోరు మూసి లాగి ఆటోలో పడేసి, సికింద్రాబాద్ ఏరియాలో కొండ ప్రాంతంలో ఒక పూరిపాకలోనికి తీసుకెళ్ళి నా కాళ్ళు చేతులు తాడుతో కట్టి మధ్యలో వ్రేలాడదీసి బెల్టుతో కొట్టనారంభించారు. గ్యాంగ్‌లోకి రాకుండా ఎందుకు మానుకున్నావు, గ్యాంగ్‌లీడర్ అన్నదొర నిన్ను చంపమన్నాడు అని కొట్టారు. అలా మూడు రోజులు కొట్టారు. గ్యాంగ్‌లో ఉన్నప్పుడు నేనెవరినీ కొట్టానో వారు కక్ష తీర్చుకుంటూ కొట్టారు.

నేను యేసుప్రభువును నమ్ముకున్నాను నన్ను వదలండి అన్నాను. మూడవ రోజు వారు నా ముక్కుల్లో, కళ్ళలో కారం

(...మిగతా 30వ పేజీలో)

# ప్రయాణంలో మజిలీ

ఏప్రిల్ 18 ఉదయం ఆరు గంటలకు కనిగిరి బస్టాండు దిగాను. నా స్నేహితుని కుమారుని వివాహము ఊరి బయట ఆయన సొంత కాంపౌండులో జరుగుతుంది. నా స్నేహితుడు రెడ్డిగారు ఇరవై సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు భావాలు కలిగిన హేతువాది. ఆయన చాలా మంచివాడు, దయ గలవాడు, నీతి నిజాయితీలు పాటించే వాడు. అటువంటి వారికి రక్షణ లేకపోతే ఎలా? నేను వారి కొరకు గత పది సంవత్సరాలుగా ప్రార్థన చేస్తున్నాను.

ఎనిమిది సంవత్సరాల క్రితం ఒకరోజు రాత్రి వారి ఇంట్లో నిద్రపోయాను. ఉదయం ఆరు గంటలకి లేచి చూస్తే ఆయన పూజ చేస్తున్నాడు. దాదాపు అరగంట పూజలో కూర్చున్నాడు. ఎవరికయితేనేమి దైవభక్తిలోకి వచ్చాడు అని ఆయన కుటుంబ రక్షణ కొరకు ప్రార్థించటానికి మరింత పట్టుదల కలిగింది.

ఆరునెలల క్రితం నాకు ఫోనుచేసి కనిగిరిలో రామకృష్ణ మఠంలో ఒక అరగంట మాట్లాడుతావా? అని అడిగాడు. నేనేమి మాట్లాడతాను యేసుప్రభువును గురించి మాట్లాడు తాను అంతేకదా! అన్నాను. ఆ విషయమే మాట్లాడు అన్నాడు. ఆ మీటింగులో రామకృష్ణ మఠ సభ్యులు కీర్తనలు పాడుతూ యేసుప్రభువును కూడా వారు స్తుతించటం విన్నాను. నేను యేసు రక్షణను గురించి అరగంట మాట్లాడి వచ్చాను.

ఈ రోజు ఈ వివాహ వేదికను చూస్తే అన్యుల దేవతల ఫోటోలు ఏమీలేవు. వివేకానందుడు, రామకృష్ణ పరమహంస, శారదాదేవు ఫ్లెక్సీలు పెద్దవి కనిపించాయి. కొంచెంసేపటికి పదిమంది చదువుకున్న యవనస్తులు స్టేజిమీదకు వచ్చి రామకృష్ణ పరమహంసగారి భక్తిగీతాలు తాళం వేస్తూ పాడుతున్నారు. అప్పటికి పెండ్లి పందిరిలో పాతికమంది జనం కూడా లేరు. 35 సంవత్సరాల స్త్రీ నలుగురు పిల్లలతో పందిరిలోకి వచ్చింది. ఆమె కనిగిరి వాస్తవ్యురాలు కాదు. విడిది ఇంట్లోకి వెళ్ళి అరగంట తర్వాత తిరిగివచ్చి స్త్రీల విభాగము తట్టు నాకు చేరువలో కూర్చుంది.

నేను ఇంత తొందరగా ఎందుకు వచ్చానా? టైము వేస్టవుతుంది అని మనసులో కొంచెం బాధపడ్డాను. రెడ్డిగారు నా వెనుకగా వచ్చి నన్ను పలకరించారు. ఎంతసేపయింది అన్నారు. ఒక గంట అన్నాను. పెండ్లి మండపంలో పూజారులు లేరే అన్నాను. వస్తారు అన్నాడు. భజంత్రీలు లేవే అన్నాను. వస్తారు అని నన్ను కూర్చోబెట్టి పెండ్లి స్టేజి మీదకు వెళ్ళి క్రైస్తవులు ప్రార్థన చేసినట్లు తల నేల ఆనించి మోకరించి ప్రార్థించి అక్కడున్న వారితో కలసి భజన చేయటం ప్రారంభించాడు.

నేను నా కెమెరా తీసుకొని ముందుకు వెళ్ళిస్టేజీ మీదవున్న రెడ్డిగారిని రెండు ఫోటోలు తీసుకుని తిరిగి వచ్చి నా కుర్చీలో కూర్చుంటుంటే, ఇంతకుముందు నాకు చేరువలో కూర్చున్న స్త్రీ నా వైపు చూచి మీరు కూడ రామకృష్ణ శిష్యులా? అని అడిగింది. లేదు, నేను యేసు శిష్యుడిని అన్నాను. మిమ్మల్ని చూడగానే మీరు యేసు శిష్యులు అనుకున్నాను అంది. షర్టు మీద యేసు బ్యాడ్జి చూసి అనుకున్నారా? అన్నాను. లేదు, మీ ముఖం చూసి అనుకున్నాను అంది.

మీరు పెండ్లి వారి బంధువులా అంది. కాదు, రెడ్డిగారు నా స్నేహితుడు అన్నాను. మరి మీరో అన్నాను. పెండ్లి కుమార్తె పినతల్లిని అని నేను యేసుప్రభువును అంగీకరించాను అంది. నేను ఆశ్చర్యపోయాను. తర్వాత ఆమె ఎలా ప్రభువును అంగీకరించింది, ఇప్పుడు ఆమె ఎదుర్కొంటున్న పరిస్థితులు, తన కుటుంబములో తానొక్కతే యేసుని రక్షణ పొందింది చెప్పింది. తర్వాత ఆమె అడిగిన అనేక ప్రశ్నలకు జవాబు చెప్పాను. హన్నాకృప, నా రచనలు ఆమెకు ఇచ్చాను.

నన్ను ఉదయం ఆరు గంటలకే ఈ పెండ్లి మందిరం లోనికి తీసుకొని రావడంలో దేవుని ఉద్దేశము గ్రహించాను. దేవుని స్తుతించాను. ఆమె అడ్రసు ఇచ్చారు. ఇప్పుడు ఆమెకు ప్రతి నెలా పత్రిక అందించబడే ఏర్పాటు దేవుడు చేశాడు.

తన బిడ్డల ఆత్మీయ ఎదుగుదలకై ప్రభువు యొక్క ప్రణాళికలు ఎప్పుడూ ఉంటాయని గ్రహించాను.

## ఉత్తరము

ప్రియమైన హన్నాకృప పాఠకులకు యేసుక్రీస్తు నామమున వందనములు.

నా పేరు బోరగుడి కనికరమ్మ. మాది కృష్ణాజిల్లా కోలవెన్ను గ్రామము. రిటైర్డ్ టీచర్ని. హన్నాకృప పత్రికను బొకినాల ఇశ్రాయేలుగారి యొద్ద తీసుకున్నాను. అయ్యా! ఈ పుస్తకములోని 'శాశ్వత రక్షణ' అను అంశముపై వ్రాసిన అమూల్యమైన సారాంశము చదువుతుండగా నాకు ఎక్కడ లేని సంతోషము, దుఃఖము, ఆదరణతో నా హృదయం నిండింది. నా ప్రార్ధనా జీవితంలోని చిన్న సంఘటనను మీకు తెలుపుటకు పై సంగతులు మీకు వ్రాయు చున్నాను.

అయ్యా! నేను సర్వీసులో వున్న రోజుల్లో ఒకరోజు ఉదయం సెలవుపెట్టి ఉపవాస ప్రార్ధన చేసికొన్నాను. ప్రార్ధనలో హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం అని వినిపించింది. స్కూలుకు వెళ్ళినా అక్కడ కూడా వినిపిస్తుంది. నేను చర్చికి వెళ్ళి బైబిల్ తెరచి ఆ అధ్యాయము చదివాను. అక్కడే పడిపోయేటంత భయం, చెమటతో తడిసిపోయాను. మరల మరల 6సార్లు చదివాను. మీరు వ్రాసిన శాశ్వత రక్షణ అంశము చదువుచుండగా తమరు ఆ అధ్యాయము చదువుతూ, ద్వితీయోపదేశ కాండము మొదటి పది అధ్యాయాలను చదువమన్నారు. చదివాను. ఇశ్రాయేలీయులు ఐగుప్తు చెర నుండి కానానుకు ప్రవేశించుట. అయ్యా! క్షమించండి, పిల్లలకు పెద్ద కవర్లు తెమ్మని చెప్తే ఇవే కవర్లు తెచ్చారు.

అయ్యా! ఈ హెబ్రీ పత్రిక 6వ అధ్యాయమందలి లోతైన అర్ధజ్ఞానమును సారాంశమును తెలియజేయ కోరుచున్నాను. చదివితే తెలియలేదా అందురేమో. తమరు వ్రాసిన పత్రిక చదివినప్పుడు మరీ మరీ ఆ అధ్యాయము యొక్క దైవ విలువను, మర్మమును దయతో తెలియజేసి నన్ను జీవింప జేయుదురని ప్రార్ధించుచున్నాను. మీకు ప్రభువు నామమున చాలా వందనములు.

మీ విధేయురాలు

**సి. హెచ్. కనికరమ్మ**

## ఉత్తరమునకు జవాబు

ప్రభువునందు ప్రియమైన సహోదరి కనికరమ్మకు పాస్టర్ జోసెఫ్‌గారు దీవించి వ్రాయుట.

అమ్మా, నీవు హన్నాకృప ఎడిటర్ కొడవటికంటి సామ్యేల్‌రాజేంద్రగారికి వ్రాసిన లెటరు నాకు చూపించారు. అందులో 'శాశ్వత రక్షణ' అను శీర్షిక నిన్ను ఆత్మీయంగా ఎంతగానో ప్రభావితం చేసినందుకు చాలా సంతోషి స్తున్నాను. ఈ శాశ్వత రక్షణను గురించి ఇంకా విపులంగా నీవు తెలుసుకొనుటకుగాను హెబ్రీ పత్రిక 6వ అధ్యాయము తెలుసుకొనుటకుగాను నీకు ఒక పుస్తకము పంపగలము. నీ చిరునామా పూర్తిగా వ్రాసి ఎడిటర్‌గారికి పంపించండి. మా కొరకు ప్రార్ధించండి. మీ కొరకు మా అనుదిన ప్రార్ధనలో జ్ఞాపకము చేసికొంటాము.

## గమనిక

బ్రదర్ తులాబందుల సుధాకర్, చీరాల. వీరు వైశ్యులు. చిన్నతనములోనే పోలియో వలన రెండు కాళ్ళు పని చేయనివి. అయినను ప్రభువు కృపవలన రక్షణాను భవములోనికి ప్రవేశించి ప్రభువుతో కలసి జీవిస్తున్నారు.

చాలమంచి కాగితం మీద ముద్రించబడిన కరపత్రికలను వీరు తన సొంత ఖర్చుతో తయారు చేసియున్నారు.

**1. నిజమైన స్వాతంత్ర్యము, 2. నీ కోసం మరో నూతన సంవత్సరం, 3. లోకరక్షకుడు, 4. వారసుడు, 5. తప్పిన మరణం, 6. రాజాధిరాజు, 7. అలెగ్జాండర్ ది గ్రేట్, 8. శ్రేష్టమైన బహుమానము, 9. ఆ తర్వాత...., 10. పరమ వైద్యుడు, 11. తాజ్‌మహాల్, 12. నీ భారమేమిటి?, 13. రహస్యం, 14. యధార్ధము, 15. విడుదల ఎలా?, 16. ఇది మతమా?, 17. నీ ఆత్మ ఎక్కడికి, 18. చంద్రలీల, 19. మతం నుండి మార్గంలోనికి, 20. మరణం నుండి జీవమునకు, 21. దేవుడు ఎవరు?, 22. సంతోషం, 23. శాంతి ఆత్మశాంతి**

కావలసిన వారు క్రింది అడ్రసుకు వ్రాసి పొంద వచ్చును.

**తులాబందు సుధాకర్**

18-9-49, బందావారి వీధి, చీరాల

సెల్ : 9848379758

యుగాంతమైన, దేవుని రాకడ అయినను మానవ మరణమైనను ఒకటే. ఏది సంభవించినా మనిషి దేవుని ఎదుట నిలువ వలసిందే పై మూడు సంఘటనలు సంభవించనంత వరకు మానవుడు తన జీవితాన్ని దేవుని ఎదుట నిలుబడటానికి యోగ్యత సంపాదించే వీలుంది.

ఇక్కడ ప్రభువు తన ఇంటి వారికి తగిన వేళ అన్నము పెట్టుటకు వారిపైన కొందరు దాసులను నియమించాడు. దేవుని ఇల్లు చాలా పెద్దది. అందులో అందరూ పనివారు కాదు. కొందరికి మాత్రమే ఆయన బాధ్యత అప్పగించాడు. బాధ్య అప్పగించేటప్పుడు. తన ప్రజలలో మంచి వారికే అప్పగిస్తాడు కదా! అలానే ఆయన తన ప్రజలలో కొందరిని పరీక్షించి యోగ్యమైన వారినే బుద్ధిమంతులైన వారు, నమ్మకమైన వారినే ఎంచుకుని వారికి బాధ్యతలు అప్పచెప్పి వెళ్ళిపోయాడు. ఆయన మరలా తిరిగి వస్తాడని అందరికి తెలుసు. తాను ఇప్పుడు చేస్తున్న ప్రతి క్రియకు లెక్క అప్పచెప్పవలసి ఉందని అందరికి తెలుసు.

యజమానుని దగ్గర ఉన్న పని వారందరిలో యోగ్యులైన వారికి ఆయన పని అప్పచెప్పి వెళ్ళాడు. అయితే, మొదట్లో అందరూ యోగ్యులే. కాని కాలము గడిచే కొలది యజమాని లేని ఇల్లు ఎక్కువకాలం దాసుల పరిపాలనలో ఉండే కొలది దాసుల జీవితాలలో మార్పులు రాసాగాయి. తాము ఒక యజమానుకి దాసులమని మరచిపోయి, తామే యజమానులమని కొందరు అనుకోసాగారు. ఆ యింటి లోని వారందరి కంటే తాము ఘనులమని భావించారు. దాసుడైన వారు ఇప్పుడు దుష్టుడైనాడు. తన తోడి వారిని హింసించటం, తాను సుఖించటం ప్రారంభించాడు. తనకివ్వబడిన ధనము, ఆహారము ఇతరులకు పంచి పెట్టటానికి అని మరచిపోయి ఇదంతా తనదే అనుకొని తనవంటి పాడైన హృదయం కలిగిన వారితో కలిసి తినటం, త్రాగటం మొదలుపెట్టాడు.

యజమాని రావటానికి పట్టే సమయం లెక్కలు వేసుకొని ఈ పరిస్థితులలో యజమాని రాడు, ఈ పరిస్థితులలో యజమాని వస్తాడు అని రాకడ ప్రసంగాలు మొదలుపెట్టారు. యజమానుడు వెళ్ళేముందు ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెళకువగా ఉండుడి, అంటే మంచిగా ఉండండి అన్నాడు. అయితే ఆ దాసుడు కనిపెట్టని దినములోను, అనుకొనని ఘడియలోను యజమానుడు వచ్చి అతి కఠినమైన తీర్పు, నరికించి తర్వాత వేషదారులతో కూడా వానికి పాలు నియమించును. తర్వాత అంతములేని వేదన.

ప్రవక్తయైన ఎలీషా దగ్గర వున్న శిష్యులందరిలో అతి ముఖ్యుడు గెహాజీ ఎలీషా వ్యక్తిగతమైన శిష్యుడు. గెహాజీ అతను గొప్ప విశ్వాసి అయినందునే ప్రముఖుడైనాడు. ఎలీషా ఎక్కడ వుంటే అక్కడ, షోమ్రోనులో ఉంటే అక్కడ ఉన్నాడు, కర్మేలు పర్వతము మీద వుంటే అక్కడ ఉన్నాడు. చాలా మంచివాడు. వినయము గలవాడు. ఇది నిజమే. కానీ ఎలీషా ప్రధముడైన తర్వాత అతనికి వచ్చిన రోదనలలో అతను చేసిన చిన్న చిన్న వ్యతిరేక పనులలో అతనికి శిక్ష రాలేదు. కనుక ఎలీషా యొక్క దైవత్వము దైవశక్తిని గ్రహించలేక పోయాడు. కనుక కుష్ఠువ్యాధి సంపాదించుకున్నాడు.

ఈ హెచ్చరికలు యేసు తన రాకడకు ముందు ఆయన నియమించిన సంస్థల యజమానులను గురించి జాగ్రత్త అని చెప్పాడు. అదే విధంగా దేవుని బిడ్డలు ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన పెండ్లి కుమార్తె గుంపులోని విశ్వాసులు వారి దీపములు వెలుగుచున్నవి అని తమను తాము పరీక్షించుకొనకుండా నిద్రలో వున్న వారిని గురించి యేసు చెప్పాడు.

పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు ఏర్పరచబడిన వారు పదిమంది. వీరందరు వారిని యోగ్యతలను బట్టి మిగిలిన కన్యలందరికంటే యోగ్యులు.

## రా గ మా లి క

(గేయ రచన : రెవ. గోను రాజమణి, అమెరికా)

1. నీ జనన కేక నే వినిన ఘడియనే
పరికించితి నీ జీవిత పుటలన్
నిశ్చయించితి నీ తోడుగ నిలిచి
పయనింపగ నీ జీవన గమనం
పలికింపగ నీలో వసంతరాగం

2. పాలబుగ్గల పసికందువుగా
పాఠశాలకై పయనించు వేళ
ప్రార్ధించుటకై మోకరిల్లగా
పల్లవించితి నీ తల్లిమోమున
దరహాస మధుర మోహనరాగం

3. యవ్వన కుసుమం వియగనే
పరువపు చినుకులు కురియగనే
కలిమి లేములలో కష్టసుఖములో
కన్నీరు తుడిచే కులసతి నొసగి
పులకింపజేసితి కళావతి రాగం

4. లోకపు ఆశల పాశములో
చీకటి బ్రతుకుల కూటమిలో
ఆటల పాటల అల్లరిలో
అలమటించు నీ యాత్మను బ్రోవను
బలికించితి రుధిరామృత శ్రీరాగము

5. కోరికలనెడి సుడిగాలిలో
బాధ్యతలనెడి జడివానలో
అనురాగ ద్వేషపు అలజడిలో
కలతనొందు నీ జీవన నావ
సిలువ చేరగా పాడితి తోడి

6. సంధ్యాసమయ సమీపములో
వార్ధక్యపు రేఖల సమూహములో
నిరాశ నిస్పృహ భీకర ఛాయలలో
నీకై నిలిపితి వాక్యపు దివ్వెను
నీలో వెలిగెడు కిరణావళిగా

7. అశ్రుభరిత నీ నయనంబులో
ఆశాపూరిత వదనంబులో
సువార్త శోభిత హృదయంబులో
విశ్వాస జనిత పయనంబులో
ఆలపించితి నీకై హంస ధ్వనిరాగం

(26వ పేజీ తరువాయి...)

పెట్టి నా ముఖం మీద పాస్ పోశారు. రేపు వచ్చి వీడ్ని ముక్కలు ముక్కలుగా నరుకుదాం అని వెళ్ళిపోయారు. నేను యేసుప్రభువా? యేసుప్రభువా? అని అరుస్తూనే ఉన్నాను. అప్పుడు గొప్ప వెలుగు కలిగింది. నా కళ్ళలో, ముక్కులలోని కారం పోయింది. ఆ వెలుగు చిన్నచిన్నగా తగ్గిపోయి చిటికెన వ్రేలంత అయింది. దాంతో నేను నా కట్లు కాల్చి విప్పుకున్నాను. అక్కడ ఒక టేబుల్ ఉంది. దాని మీదకు ఎక్కి తలతో తాటాకు కప్పులో సందుచేసి పైకి ఎక్కి అక్కడ నుండి క్రిందికి దొర్లిపోతూ పడ్డాను. నా శరీరమంతా గీచుకొని పోయి రక్తసిక్తమయింది. నా శరీరమంతా పాస్, లెట్రిన్ వాసన. అక్కడ ఒక మురికిగుంట ఉంటే అక్కడ కడుక్కోవడం మాత్రం నాకు గుర్తుంది.

తర్వాత బస్టాండ్‌కి ఎలా వచ్చానో తెలియదు. సరిగ్గా రాత్రి పదకొండున్నర అయింది. లాస్ట్ బస్ ఫిలింనగర్ లాస్ట్‌బస్ ఎక్కాను. కండక్టర్‌కి అంతా చెప్పాను. ఆయన ఆటో మాట్లాడి మా యింటికి పంపించాడు. ఇంటి దగ్గరు నాకు సేవ చేయటం ఇష్టం లేక ఎక్కడికైనా పారిపోయానని అనుకొంటున్నారు. నా శరీరం మీద గాయాలు చూచి అందరూ ప్రార్ధించి నూనె రాశారు. అక్కడే ఉంటే నాకు అపాయమని నన్ను నెల్లూరు పంపించారు.

దగదర్తి దగ్గర ఇమ్మానియేలు ప్రార్థన మందిరంలో ఒక సంవత్సరం పరిచర్య చేశాను తర్వాత నెల్లూరులో యేసన్న సభలకు వచ్చాను. యేసన్నగారు హోసన్న మినిస్ట్రీస్‌లో బైబిల్ ట్రైనింగ్ ఇచ్చారు. తొమ్మిది సంవత్సరాలు అక్కడే ఉన్నాను. తర్వాత నాయుడుపేట మన్నారు పోలూరులో సేవ ప్రారంభించాను. నెల్లూరులో నిత్యజీవ పరిచర్యలో బైబిలు ట్రైనింగ్ చేశాను. మన్నార్‌పోలూరు వాస్తవ్యులు పంట్రంగం (నాగయ్య) కృపాశేఖర్ విజయమ్మగారి రెండవ కుమార్తె భారతితో 2008 డిసెంబర్ 10న నాయుడుపేట తుమ్మూరు లూథరన్ చర్చిలో బిషప్ ప్రసాదరావుగారిచే నా వివాహము జరిగింది.

మన్నారుపోలూరులో నివశించే ఆనందం దేవకుమార్ గారు అగ్రికల్చర్ మార్కెటింగ్‌లో సూపరింటెండెంటుగా రిటైరై ఆయన సతీమణి విజయకుమారిగారితో కలసి ప్రభువు సేవలో గొప్ప సహకారిగా ఉన్నారు. వారు నన్ను బహుగా ఆదరించారు. ఈ సాక్ష్యము నిమిత్తము ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక! ఆమెన్.

# North East West South వార్తలు

## ఛత్తీస్‌ఘర్‌లో 11 మంది పాస్టర్ల అరెస్ట్

ఛత్తీస్‌ఘర్‌లో సర్జుగా జిల్లాలోని ఒక గ్రామంలో ఫిబ్రవరి 17వ తేది రాత్రి జరుగుతున్న ఒక ప్రార్ధన కూడికపై బి.జె.పి. గూండాలు దాడిచేసి పాస్చర్లను, విశ్వాసులను కొట్టారు. ఈ కూడికకు పలువురు పాస్టర్లు హాజరయ్యారు. స్థానిక క్రైస్తవ సంఘం పోలీసుల అనుమతి పొందిన తర్వాతనే ఈ ప్రార్ధన కూడికను ఏర్పాటు చేసింది. దాడికి బి.జె.పి. శాసనసభ్యుడు నాయకత్వం వహించాడు.

అక్కడ మతమార్పిడిలు జరుగుతున్నవని ఆ శాసన సభ్యుడు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చారు. అప్పటికే బి.జె.పి. గూండాలు బ్యానర్లు, బైబిళ్ళు చించివేశారు. మైకులు విరగ్గొట్టారు. ఇంత జరిగినా పోలీసులు గూండాలకు మద్దతు పలికి 11 మంది పాస్టర్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. వారిపై కేసు నమోదు చేశారు.

**కందమాల్ జిల్లాలో హత్య :** ఒరిస్సాలోని కందమాల్ జిల్లాలో రుదంగియా అనే గ్రామంలో ఆదివాసి క్రైస్తవుని ఫిబ్రవరి 19వ తేదీన హిందూత్వ గూండాలు దారుణంగా హత్య చేశారు. ఈ క్రైస్తవుని అడవులలోకి తీసుకుపోయి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు జరుగలేదు.

## క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళకు త్వరలో ప్రభుత్వ సహాయం

క్రైస్తవ మైనారిటీ పాఠశాలలకు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయించింది. 1255 పాఠశాలల్లోని 44 వేల 962 మంది విద్యార్ధులకు టీచర్ల కొరత తీర్చనున్నది. ఒక్కొక్క విద్యార్ధిపై సుమారు అయిదు రూపాయలు నెలకు ఖర్చు చేయాలని సంకల్పించింది. స్కూళ్ళ విద్యాశాఖ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో త్వరలో నిర్ణయాలు తీసుకుంటారని తెలిసింది. మన రాష్ట్రంలో క్రైస్తవ యాజమాన్యాల నిర్వహణలో 1355 ఎయిడెడ్ స్కూళ్ళు పనిచేస్తున్నాయి. వీటిలో టీచర్ల కొరత అధికంగా వుంది. టీచర్ల కొరత వల్ల 44,962 మంది విద్యార్ధులకు విద్య లభించటం లేదు. ఈ స్కూళ్ళు అధికశాతం ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రాంతాలలో వున్నాయి. వీటికి 7,230 మంది ఉపాధ్యాయుల అవసరం వుంది. కాని, ప్రస్తుతం 4544 మంది వున్నారు ఎయిడెడ్ స్కూళ్ళలో కొత్తగా నియమించబడే టీచర్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం ఎయిడ్ ఇవ్వటం నిలిపేసింది. దీని ఫలితంగా రిటైరైన టీచర్ల స్థానంలో క్రొత్త వారి నియామకం జరగలేదు. కావున టీచర్ల కొరత కారణంగా విద్యా కుంటుపడింది. ఈ వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విషయాలు తెలుసుకుని, సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను, ఆయన ఆదేశించారు. ఆ పిమమట విద్యాశాఖ అధికారులు ఒక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు దీన్ని ఆమోదించారు. త్వరలో ముఖ్యమంత్రికి అందజేస్తామని, ఆయన ఏర్పాటు చేసే సమావేశంలో చర్చలు జరిపిన తర్వాత తగు నిర్ణయాలు తీసుకుంటారని ఒక ఉన్నతస్థాయి అధికారి చెప్పారు. ఏదో ఒక విధంగా క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళను ఆదుకొనకపోతే, అవి మూతబడతాయని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ పిల్లలకు విద్య దూరమవుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.